RNI NO: TEL/TEL/2009/28544
తెలంగాణ & ఆంధ్రప్రదేశ్
# పీపుల్స్ డైరీ
సమగ్ర వార్తా దినపత్రిక
విలువలతో కూడిన నిఖార్సయిన జర్నలిజం
సంపుటి : 18 | సంచిక : 19 | Vol : 18 | Issue : 19
Editor : KONDAPARTHI KIRAN
CELL : 9493019044
కరీంనగర్, మంగళవారం 10 మార్చి 2026
Karimnagar, Tuesday 10 March 2026
పేజీలు : 08
వెల రూ : 4-00
Pages : 08
Price : 4-00

WANTED
పీపుల్స్‌డైరీ
దినపత్రిక తెలంగాణ & ఏపీలోని వివిధ జిల్లాల్లో పనిచేయుటకు స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
సెంటర్లు
◆ హనుమకొండ ◆ కరీంనగర్
◆ భూపాలపల్లి ◆ పెద్దపల్లి/రామగుండం
◆ జనగామ ◆ మహబూబాబాద్
◆ హైదరాబాద్ ◆ నిజామాబాద్
Cell : 9493019044
9618509859

## సీతారాముల సాక్షిగా
# రూ.కోట్లు స్వాహా!




- పట్టాదారులకు పంగనామం...
- అనుభవదారుల ఆగడాలు

**భూములను తమపేరుపై మార్చుకుని భారీ దందా**

- అప్పనంగా కోట్లాది రూపాయల అవార్డు జేబుల్లోకి
- 'సీతారామ' ప్రాజెక్టు కింద భూములు కోల్పోయిన అసలైన బాధితులకు మొండిచేయి
- లబోదిబోమంటున్న పట్టాదారులు...
- కోర్టు కేసులో ఉన్నా అక్రమార్కులకు అవార్డు డబ్బులు ఎలా వచ్చాయో?
- అప్పటి రెవెన్యూ అధికారులతో కలిసి అక్రమార్కుల కుంభకోణం
- న్యాయం కోసం కొట్లాడుతున్న బాధితులు
- ఖమ్మం జిల్లా రేలకాయలపల్లి రెవెన్యూ పరిధిలో భాగోతం

2వ పేజీలో..




పీపుల్స్‌డైరీ - ఖమ్మం జిల్లా ప్రతినిధి :

## వడదెబ్బతో
# చనిపోయారా?



- ఎండల మరణాలకు భారీ పరిహారం..
- రూ.4 లక్షల సాయంతో మృతుల కుటుంబాలకు భరోసా
- గతంలో కంటే భారీగా పెరిగిన పరిహారం
- డబ్బులు అందాలంటే ఇవి తప్పనిసరి

పీపుల్స్‌డైరీ-వెబ్‌డెస్క్ : వేసవి కాలం వచ్చిందంటే చాలు.. నిప్పుల కొలిమిని తలపించే ఎండలతో సామాన్యులు విలవిలలాడిపోతుంటారు. ముఖ్యంగా వడదెబ్బ బారిన పడి ప్రాణాలు కోల్పోయే దురదృష్టకర సంఘటనలు ఎన్నో చూస్తుంటాం. గతంలో ఇలాంటి మరణాలకు ప్రభుత్వం కేవలం రూ.50,000 మాత్రమే పరిహారంగా అందించేది. అయితే, పెరిగిన ఖర్చులు, బాధిత కుటుంబాల దీన స్థితిని పరిగణనలోకి తీసుకున్న రాష్ట్ర విపత్తు నిర్వహణ శాఖ (ఎస్డీఎంఏ), గతేడాది ఈ మొత్తాన్ని ఏకంగా రూ.4 లక్షలకు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. వేసవి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ఈ నిధులు ఆయా కుటుంబాలకు కొండంత అండగా నిలవనున్నాయి.

**పరిహారం పెంచినప్పటికీ, అది నిజమైన బాధితులకు అందేలా ప్రభుత్వం పక్కా నిబంధనలను రూపొందించింది.** ఒక వ్యక్తి వడదెబ్బతోనే మరణించారని నిర్ధారించడానికి మండల స్థాయిలో ఒక ప్రత్యేక కమిటీ పనిచేస్తుంది. ఇందులో రెవెన్యూ (తహసీల్దార్), ఆరోగ్య (వైద్యాధికారి), పోలీసు శాఖలకు చెందిన అధికారులు సభ్యులుగా ఉంటారు. వీరి ముగ్గురి విచారణలో ఆ మరణం ఎండ తీవ్రత వల్లే జరిగిందని తేలితేనే ప్రభుత్వం పరిహారాన్ని మంజూరు చేస్తుంది.

**చట్టపరమైన ఆధారాలు అవసరం...**

వడదెబ్బ మరణాలకు (మిగతా 2లో...)

# అప్పుగా విద్యుత్!

2లో

- విద్యుత్ శాఖ వినూత్న ప్రయోగం?
- ఆర్థిక భారం నుంచి బయటపడే ఛాన్స్



## ఇన్సూరెన్స్ డబ్బుల కోసం
# భర్తనే ఏసేసిన భార్య

- ఖమ్మంలో ఆటో డ్రైవర్ హత్యకేసును ఛేదించిన పోలీసులు
- రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించేందుకు యత్నం
- చివరకు భార్యే సూత్రధారిగా తేల్చిన పోలీసులు

5లో

## క్రీడాకారులను మరింత
# ప్రోత్సహిద్దాం



- అన్ని వసతులతో స్పోర్ట్స్ యూనివర్సిటీ సిద్ధం చేయండి
- స్టేడియం ఆధునికీకరణ చేయండి
- అంతర్జాతీయ పోటీల్లో పాల్గొనేలా రాష్ట్ర క్రీడాకారును తీర్చిదిద్దాలి
- సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు

పీపుల్స్‌డైరీ-హైదరాబాద్ : తెలంగాణలో క్రీడాకారులను మరింత ప్రోత్సహించాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ క్రమంలోనే స్పోర్ట్స్ యూనివర్సిటీలో అత్యాధునిక సౌకర్యాలను కల్పించడంపై చర్చించారు. ఇప్పటివరకు ఉన్న మైదానాలను అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా తీర్చిదిద్దాలని పేర్కొన్నారు. ఈ క్రమంలోనే స్పోర్ట్స్ వర్సిటీ డిజైన్లను పరిశీలించారు. ఒలింపిక్స్, కామన్వెల్త్ గేమ్స్‌కు ఆతిథ్యం ఇచ్చేలా నిర్మాణాలు చేపట్టాలని ఈ సందర్భంగా సీఎం ఆదేశాలు ఇచ్చారు.

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇవాళ క్రీడాశాఖపై సమీక్ష చేపట్టారు. యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీలో సౌకర్యాల కల్పన.. అంతర్జాతీయ ప్రమాణాలతో అన్ని రకాల క్రీడలకు అనువుగా మైదానాల ఏర్పాటుపై సంబంధిత అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఒలింపిక్స్, కామన్‌వెల్త్ గేమ్స్ లక్ష్యంగా తెలంగాణలోని క్రీడాకారులకు ట్రైనింగ్ ఇచ్చేందుకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి సారించాలని అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో సంబంధిత శాఖ ఉన్నతాధికారులతో క్రీడాశాఖపై సీఎం రేవంత్ సమీక్ష నిర్వహించారు. హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఔట్ డోర్ స్టేడియం పునరుద్ధరణతో పాటు (మిగతా 2వ పేజీలో...)

# గిదేందయ్యా సామి!



**గాలి మోటర్‌లో బీడీ తాగిండు...**

**నిందితుడిపై కఠిన చర్యలకు సిఫారసు**

**పీపుల్స్‌డైరీ-వెబ్‌డెస్క్ :** విమాన ప్రయాణాల్లో కఠినమైన భద్రతా నిబంధనలు ఉన్నప్పటికీ.. కొందరు ప్రయాణికులు చేసే పనులు తోటి ప్రయాణీకుల ప్రాణాలను ప్రమాదంలో నెడుతున్నాయి. తాజాగా ఢిల్లీ నుంచి గోవా వెళ్తున్న ఆకాశ ఎయిర్ విమానంలో ఓ ప్రయాణీకుడు ఏకంగా టాయిలెట్లో బీడీ తాగుతూ పట్టుబడటం సంచలనం సృష్టించింది. ఈ ఘటనపై గోవా పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం.. శనివారం ఢిల్లీ నివాసి అయిన ఆశిష్ అనే ప్రయాణికుడు ఢిల్లీ నుంచి గోవాకు ఆకాశ ఎయిర్ విమానంలో ప్రయాణిస్తున్నాడు. విమానం గాల్లో ఉండగా.. నిందితుడు విమానంలోని లావెట్రీలోకి వెళ్లి రహస్యంగా బీడీ వెలిగించాడు. పొగ రావడాన్ని (మిగతా 2వ పేజీలో...)



# సీతారాముల సాక్షిగా... రూ.కోట్లు స్వాహా

పీపుల్స్‌డైరీ - ఖమ్మం జిల్లా ప్రతినిధి :

**సీతారాముల సాక్షిగా భారీ అక్రమాలకు తెరలేపారు కొందరు అక్రమార్కులు. అధికారులను మచ్చిక చేసుకుని రికార్డులల్లో సర్వే నెంబర్లు మార్చి ప్రభుత్వాన్ని, పట్టాదారులను దారుణంగా మోసం చేసి పెద్ద స్కాంకు తెరలేపడం సంచలనంగా మారింది. ఈ అక్రమ వ్యవహారంలో కోట్లాది రూపాయలు అక్రమార్కులు జేబులు నింపుకు న్నట్టు విమర్శలు వ్యక్తమవుతు న్నాయి. ఇందులో రెవెన్యూ అధికా రులకు కూడా బాగానే ముట్టినట్టు తెలుస్తోంది. వివరాల్లోకి వెళితే...**

- పట్టాదారులకు పంగనామం... ■ అనుభవదారుల ఆగడాలు
- భూములను తమపేరుపై మార్చుకుని భారీ దందా
- అప్పనంగా కోట్లాది రూపాయల అవార్డు జేబుల్లోకి
- 'సీతారామ' ప్రాజెక్టు కింద భూములు కోల్పోయిన అసలైన బాధితులకు మొండిచేయి
- లబోదిబోమంటున్న పట్టాదారులు
- కోర్టు కేసులో ఉన్నా అక్రమార్కులకు అవార్డు డబ్బులు ఎలా వచ్చాయో?
- అప్పటి రెవెన్యూ అధికారులతో కలిసి అక్రమార్కుల కుంభకోణం
- న్యాయం కోసం కొట్లాడుతున్న బాధితులు
- ఖమ్మం జిల్లా రేలకాయలపల్లి రెవెన్యూ పరిధిలో భాగోతం





దగాపడిన బాధితులు...

ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలో నిర్మాణమవుతున్న సీతా రామ ప్రాజెక్టులో భాగంగా కొన్ని ప్రాంతాల్లో పట్టాదారులు భూములు కోల్పోవాల్సి వచ్చింది. అయితే ఈ భూములకు ప్రభుత్వం ఇచ్చే నష్టపరిహారం (అవార్డు) కొందరి అక్రమార్కుల పాలిట వరంగా మారింది. అనుభవదారుగా ఉన్న కొందరు వ్యక్తులు ఇదే అదనుగా అసలు పట్టాదారులకు పంగనామాలు పెట్టి అప్పటి రెవెన్యూ అధికారులతో కుమ్మక్కై వారి పేర్ల మీద పహాణీలో పేర్లు మార్చుకుని కోట్లాది రూపాయల అవార్డును కుమ్మేశారు. ఇందుకోసం భారీ తతంగాన్ని నడిపి రికార్డులల్లో గోల్‌మాల్ చేసి అసలు పట్టాదారులకు రావాల్సిన నష్టపరిహారాన్ని అక్రమార్కులు కొట్టేసినట్టు స్పష్టమవుతోంది. ఇక్కడ ఎంతమంది చేతులు కలిపారు? ఎవరెవరికి ఎంతెంత ముట్టాయో మనం పూర్తిగా అర్థం చేసుకోవచ్చు.

### ఉమ్మడి ఖమ్మం జిల్లా రేలకాయలపల్లి రెవెన్యూ పరిధిలో అక్రమాలు

రేలకాయలపల్లి రెవెన్యూ పరిధిలో ఈ అక్రమ వ్యవహారం జరుగుతోంది. 1958 నుంచి 2018 వరకు బాధితుల పేరుపై పహానిలో పట్టాలు ఉండగా, రికార్డుల్లో సైతం నమోదై ఉన్నాయి. ముఖ్యంగా సర్వే నెంబర్ 28, 34, 35, 129, 107, 113లలో అసలు పట్టాదారులు (బాధితు లు) ఉన్నారు. ఇందులో 28, 34, 35, 113 సర్వే నెంబర్లలోని భూములు నౌకరు ఇనాం ల్యాండ్స్ కాగా, 107 అసైన్డ్ భూమిగా, 129 పట్టా ల్యాండ్స్‌గా నమోదై ఉన్నాయి. ఈ భూములన్నీ కూడా ఎన్నో ఏండ్లుగా వీరి పేరుపైనే ఉండగా, అకస్మాత్తుగా అనుభవ దారులుగా ఉన్న అక్రమార్కులు ప్రభుత్వ అందించే పరిహారం దోచేందుకు చాకచక్యం గా వారి పేర్లు నమోదు చేసుకుని అసలైన పహానిలో ఉన్న పట్టాదారులకు కుచ్చుటోపీ పెట్టారు. అయితే అక్రమార్కులు1958 నుండి 2018 వరకు పహాని లో ఉన్న 107 సర్వే నెంబర్‌ను 154/2గా, 113 సర్వే నెం బర్‌ను 113/2గా మార్పు చేసి ఈ దగాకు ఎలా తెరలేపారు అనేది ఒక ప్రశ్నార్థకంగా మారింది అనేది బాధితుల ఆరోపణ.

### ఓఆర్‌సీ లేకుండానే పట్టా మంజూరు

#### అక్రమ వ్యవహారంలో అధికారుల కీలక పాత్ర ఎంత?

ఈ అక్రమ వ్యవహారంలో అధికారుల పాత్ర కీలకంగా ఉన్నట్టు స్పష్టమవుతోంది. ముఖ్యంగా ఓఆర్‌సీ లేకుండానే పట్టా ఎలా మంజూరైందనే ప్రశ్న తలెత్తుతోంది. సర్వే నెంబర్ 28, 34, 35లో ఎస్సీలకు చెందిన ఇనాం భూమి ఓసీలకు ఓఆర్‌సీ లేకుండానే పట్టా కావడం అనుమానాస్పదంగా ఉంది. అయితే ఈతతంగంపై సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తు వేస్తే పసుపు కుంకుమల కింద పట్టాదారులు భూములు ఇచ్చారని అధికారులు ఆశ్చర్యకరమైన రిపోర్టు ఇచ్చారు. ఎస్సీలకు సంబంధించిన భూములు ఓసీలకు పసుపు కుంకుమల కింద ఎలా చెందుతాయో అనే వివరణ గౌరవనీయులైన అధికారులకే తెలియాలి.

అయితే అక్రమ వ్యవహారం సజావుగా నడిచేందుకు అప్పటి రెవెన్యూ అధికారులకు తమకు అనుకూలంగా లేని ఆర్. ఐ అధికారిని కలెక్టరేట్ కి బదిలీ (సరెండర్) చేయించి మరీ యవ్వారం నడిపినట్టు బాధితులు ఆరోపిస్తున్నారు.

### కొన్నేండ్లుగా బాధితులకు ఓఆర్‌సీ ఇవ్వడం లేదు...

తమ భూముల విషయంలో బాధితులు 2020లో ఓఆర్‌సీ కోసం దరఖాస్తు చేసు కోగా ఏండ్లు గడుస్తున్నా ఓఆర్‌సీ ఇవ్వకపోడంలో అధికారుల ఆంతర్యమేమిటో అర్థం కావడం లేదు. అసలు పట్టాదారులకు అధికారులు ఇంతకాలంగా ఓఆర్‌సీ ఇవ్వడంలో ఇంత జాప్యం ఎందుకు జరుగుతుందో అర్థం చేసుకోవచ్చు.

### కోర్టులో కేసు ఉండగానే అక్రమార్కులకు అందిన 'అవార్డు'

తమ పట్టా భూములను అక్రమార్కులు పహాణిలో తమ పేర్లు మార్చకోవడంపై బాధితులు కోర్టుకు సైతం వెళ్లారు. గత కొన్నేండ్లుగా కోర్టులో కేసు నడుస్తుండగానే అక్రమార్కులకు ప్రభుత్వ పరిహారం అందడం ఆశ్చర్యానికి గురిచేస్తోందని బాధితులు వాపోతున్నారు. అంతే కాకుండా ఇంతటి భారీ అక్రమాన్ని సంబంధిత ప్రతి అధికారికి తమ గోడును వెల్లబుచ్చుకుంటూ వినతి పత్రాలు అందజేసుకుంటూ వస్తున్న ఏ అధికారి సైతం ఈ సమస్యకి పరిష్కారం చూపించక పోవడం పై బాధితులకు ఈ భారీ అక్రమ వ్యవహారంలో పెద్దల హస్తం కూడా ఉందేమోనని అనుమానం వ్యక్తంచేస్తున్నారు.

### పెరిగిన పరిహారం...

సీతారామ ప్రాజెక్టు కింద భూములు కోల్పోయిన వారికి లక్షల్లో ప్రభుత్వం పరిహారం అందజేసింది. అయితే రేలకాయలపల్లి రెవెన్యూ పరిధిలో 2028-19లో 8 లక్షల ప్యాకేజీ కేవలం పట్టా దారులకు ఇవ్వగా, 2025లో 13వ ప్యాకేజ్ అవార్డు కింద రూ.18.50 లక్షలను కేవలం అనుభవధారులకు పరిహారం అందజేయడంలో గల కారణాలు ఏమిటి అని బాధితులు వాపోతూ తమ గోడును తెలిపారు. అయితే తమకు అందాల్సిన కోట్లాది రూపాయల ఈ పరిహారాన్నంత అక్రమార్కులు తమ జేబుల్లో నింపుకున్ని తమ పొట్టకొట్టారని విలపిస్తున్నారు.

### బాధితుల భూముల వివరాలు..

సర్వే నెంబర్ 28, 34, 35లో బసుమల్లయ్య గూడెం రెవెన్యూ పరిధిలో గుర్రం పద్మకు చెందిన 15 ఎకరాలు ఉండగా 10.20 గుంటల భూమి ప్రాజెక్టులో పోయింది. సర్వే నెం. 129లో కళ్ళోజు సుదర్శన్, 107లో కమల, 113లో కల్లోజి శ్రీనివాస్‌లు బాధితులుగా మిగిలిపోయారు. ఓఆర్‌సీ లేకుండానే అక్రమార్కుల పేరు మీదికి భూములను ఎలా మార్చారు.

### పురక్తు లేకుండా అధికారులు పేర్లు మార్చిన వైనం

ఈ దందాలో అక్రమార్కులు తమ పేరుమీద నకిలీ పత్రాలు సృష్టించి పహాణీల్లో పేర్లు మార్చుకున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు. తమ ప్రమేయం లేకుండానే అధికారులు, అక్రమార్కులు కుమ్మక్కై తమకు తీరని అన్యాయం చేశారని మండిపడుతున్నారు. ఈ విషయంలో తామే స్వహస్తాలతో భూములు రాసిచ్చినట్టు నిరూపిస్తే తమ భూములు వదులుకోవడానికి సిద్ధంగా ఉన్నామని బాధితులు సవాల్ విసురుతున్నారు.

### ఇంకా ఎంతమంది అక్రమార్కులు ఉన్నారో?

ఇలా పట్టాదారులను పక్కకు నెట్టి అక్రమంగా తమ పేర్లు ఎక్కించుకుని పరిహారం పొందిన వాళ్లలో వీరే కాక ఇంకా పెద్దఎత్తున ఉన్నట్టు తెలుస్తోంది. బయటపడకుండా చాకచక్యంగా ఇలాంటి అక్రమార్కులు సైలెంట్‌గా లక్షలాది రూపాయల పరిహారం నొక్కేసినట్టు అనుమాన పడాల్సి వస్తోంది. ఈ వ్యవహారంపై లోతుగా అధికారులు విచారణ చేయాల్సిన అవసరం ఉంది.

### ఉన్నతాధికారులు దృష్టి సారించాలి.

తమకు రావాల్సిన లక్షలాది రూపాయల అవార్డును అధికారులు, అక్రమార్కులు కుమ్మక్కై దోచుకోవడంపై ఉన్నతాధికారులు దృష్టి సారించి తగు న్యాయం చేయాలని బాధితులు విజ్ఞప్తిచేస్తున్నారు. ఇంత పెద్దఎత్తున అవినీతి, అక్రమాలు జరుగుతున్నా తమకు న్యాయం జరగకపోవడంపై బాధితులు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు దృష్టిసారించి అవినీతికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకుని అసలైన పట్టాదారులుమైన తమకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

**కదులనున్న డొంక..**
**మరెందరో బాధితులు**
పూర్తి ఆధారాలతో వచ్చే సంచికలో మరోకథనం

# అప్పుగా విద్యుత్!

- విద్యుత్ శాఖ వినూత్న ప్రయోగం?
- ఆర్థిక భారం నుంచి బయటపడే ఛాన్స్



పీపుల్స్‌డైరీ-హైదరాబాద్ : సాధారణంగా అవసరానికి డబ్బును అప్పుగా తీసుకుని వడ్డీతో కలిపి చెల్లించడం మనకు తెలుసు. కానీ, తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థలు (డిస్కంలు) ఇప్పుడు కరెంటును అప్పుగా తీసుకుని, తిరిగి కరెంటునే వడ్డీతో సహా ఇచ్చేలా ఇతర రాష్ట్రాలతో ఒప్పందాలు కుదుర్చుకుంటున్నాయి. భారీ కొనుగోలు వ్యయాన్ని తగ్గించుకోవడానికి డిస్కంలు ఎంచుకున్న ఈ మార్గం ఇప్పుడు చర్చనీయాంశమైంది.

ఉత్తరాది రాష్ట్రాల్లో ఈ సమయంలో విద్యుత్ డిమాండ్ తక్కువగా ఉంటుంది. ఇదే సమయంలో తెలంగాణలో సాగు పనులు ముమ్మరంగా సాగుతుండటంతో డిమాండ్ గరిష్ట స్థాయికి చేరుతోంది. దీన్ని ఆసరాగా చేసుకుని, ఉత్తరప్రదేశ్ పవర్ కార్పొరేషన్ (ఖుజా) తో మన డిస్కంలు కీలక ఒప్పందం చేసుకున్నాయి.

**అప్పు:** ఈ నెలాఖరు వరకు రోజుకు గరిష్ఠంగా 3,000 మెగావాట్ల విద్యుత్‌ను తెలంగాణ తీసుకోవచ్చు. **వడ్డీ:** తీసుకున్న విద్యుత్తుకు అదనంగా 5 శాతం కరెంటును కలిపి తిరిగి చెల్లించాలి. **తిరిగి ఇచ్చే సమయం:** తెలంగాణలో డిమాండ్ తగ్గే ఏప్రిల్ 20 నుంచి జూలై 10 మధ్య ఈ 'బకాయి'ని చెల్లించాల్సి ఉంటుంది. ఇదే తరహాలో మధ్యప్రదేశ్ విద్యుత్ సంస్థతో కూడా రోజుకు 500 మెగావాట్ల కోసం చర్చలు జరుగుతున్నాయి.

రికార్డు స్థాయిలో డిమాండ్.. బోర్ల వినియోగమే కారణం! రాష్ట్రంలో ప్రస్తుతం దాదాపు 30 లక్షల వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు (బోర్లు) ఉన్నాయి. ఫిబ్రవరి, మార్చి నెలల్లో పంటల సాగుకు నీటి అవసరాలు పెరగడంతో విద్యుత్ వినియోగం రికార్డులు తిరగరాస్తోంది. ఈ నెల 3వ తేదీన రాష్ట్ర చరిత్రలోనే అత్యధికంగా 18,139 మెగావాట్ల గరిష్ట డిమాండ్ నమోదైంది. గత ఏడాదితో పోలిస్తే ఇది దాదాపు 2,000 మెగావాట్లు ఎక్కువ.

### తప్పిన ఆర్థిక భారం

బయటి మార్కెట్లో (ఎనర్జీ ఎక్స్ఛేంజ్) విద్యుత్ కొనాలంటే యూనిట్‌కు రూ. 10 వరకు ధర పలుకుతోంది. దీనివల్ల డిస్కంలు రోజుకు సుమారు రూ. 50 కోట్లు అదనంగా వెచ్చించాల్సి వస్తోంది. ఈ భారీ ఆర్థిక భారం నుంచి బయటపడటానికే 'కరెంటుకు కరెంటు' ఇచ్చే ఈ పద్ధతిని అధికారులు ఎంచుకున్నారు. మన దగ్గర మిగులు ఉన్నప్పుడు పక్క రాష్ట్రాలకు ఇచ్చి, అవసరమైనప్పుడు వడ్డీతో సహా వెనక్కి తీసుకోవడం వల్ల అటు రైతులకు అంతరాయం లేని విద్యుత్ అందుతుంది, ఇటు డిస్కంల ఖజానాపై భారం పడదు

# వడదెబ్బతో చనిపోయారా...?

(మొదటి పేజీ తరువాయి)

సంబంధించి ప్రభుత్వ సాయం పొందాలంటే కొన్ని చట్టపరమైన ఆధారాలు అత్యవసరం. కేవలం ఆరోపణల ఆధారంగా ప్రభుత్వం నగదు విడుదల చేయదు. కాబట్టి ఎవరైనా వడదెబ్బతో మరణించినట్లయితే ఈ క్రింది జాగ్రత్తలు తీసుకోవాలి.. పోస్ట్‌మార్టం : మరణానికి కారణం వడదెబ్బ అని శాస్త్రీయంగా నిరూపించడానికి పోస్ట్‌మార్టం నివేదిక తప్పనిసరి. డాక్యుమెంటేషన్: డెత్ సర్టిఫికేట్‌తో పాటు, పోలీసులు నిర్వహించే పంచనామా రిపోర్టును దరఖాస్తుకు జత చేయాలి. దరఖాస్తు ప్రక్రియ: ఈ పత్రాలన్నింటినీ సిద్ధం చేసుకుని స్థానిక తహసీల్దార్ కార్యాలయం ద్వారా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది.

ప్రభుత్వం అందిస్తున్న ఈ రూ.4 లక్షల ఆర్థిక సాయం, కుటుంబ పెద్దను కోల్పోయి రోడ్డున పడే కుటుంబాలకు కనీస భరోసానిస్తుంది. అయితే, ప్రాణం కంటే ఏదీ విలువైనది కాదు కాబట్టి, ఎండలు తీవ్రంగా ఉన్న సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆరోగ్య శాఖ సూచిస్తోంది.

# గిదేందయ్యా సామీ!

(మొదటి పేజీ తరువాయి)

గమనించిన విమాన సిబ్బంది వెంటనే అప్రమత్తమై అతడిని పట్టుకున్నారు. నిందితుడి వద్ద ఒక లైటర్ కూడా ఉన్నట్లు గుర్తించారు.

విమానంలో ధూమపానం చేయడం చట్టరీత్యా నేరం మాత్రమే కాదు.. అది విమాన భద్రతకు పెద్ద ముప్పు. లైటర్, నిప్పు వల్ల విమానంలో ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదం జరిగే అవకాశం ఉందని, ఇది వందలాది మంది ప్రయాణికుల ప్రాణాలను పణంగా పెట్టడమేనని ఎయిర్‌లైన్ ప్రతినిధులు పేర్కొన్నారు. నిందితుడు సెక్యూరిటీ చెకింగ్‌ను దాటి లైటర్‌ను విమానంలోకి ఎలా తీసుకువెళ్లగలిగాడనేది ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారింది.

### నిందితుడిపై కఠిన చర్యలు

విమానం గోవాలోని మోపా ఎయిర్‌పోర్టులో ల్యాండ్ అయిన వెంటనే.. ఎయిర్‌లైన్ సిబ్బంది నిందితుడిని స్థానిక పోలీసులకు అప్పగించారు. నిందితుడిపై 'భారతీయ న్యాయ సంహిత' (బీఎన్ఎస్), 'సివిల్ ఏవియేషన్ భద్రతకు వ్యతిరేకమైన చట్టవిరుద్ధ చర్యల అణిచివేత చట్టం' కింద కేసు నమోదు చేసినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ ఘటనపై పూర్తి స్థాయి విచారణ జరుపుతున్నట్లు మోపా ఎయిర్‌పోర్ట్ పోలీసులు తెలిపారు.



# క్రీడాకారులను మరింత ప్రోత్సహిద్దాం

(మొదటి పేజీ తరువాయి)

ఇండోర్ స్టేడియం.. యూనివర్సిటీ కాంప్లెక్స్.. హాస్టల్ భవనాలు, అన్ని రకాల క్రీడా మైదానాలు.. శిక్షణకు అవసరమైన ఇతర సౌకర్యాలు ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్పోర్ట్స్ యూనివర్సిటీకి సంబంధించిన నిర్మాణాల డిజైన్లను పరిశీలించి, పలు సూచనలు చేశారు.

ఒలింపిక్స్ వంటి అంతర్జాతీయ పోటీల్లో తెలంగాణ క్రీడాకారులు ప్రతిభ చూపించేలా వారికి సరైన శిక్షణ ఇవ్వాలని.. దానికి అవసరమైన అన్ని సౌకర్యాలతో స్పోర్ట్స్ వర్సిటీని రెడీ చేయాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. స్పోర్ట్స్ యూనివర్సిటీకి సంబంధించి ప్రతిపాదిత నిర్మాణాల పలు ఆర్కిటెక్చర్ నమూనాలను సీఎం పరిశీలించారు.

భవిష్యత్తులో ఒలింపిక్స్, కామన్వెల్త్ వంటి ఇంటర్నేషనల్ మెగా ఈవెంట్లకు తెలంగాణ ఆతిథ్యం ఇచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సీఎం రేవంత్ సూచించారు. ఒలింపిక్స్‌లో తెలంగాణ క్రీడాకారులు సత్తా చాటేలా వారిని తీర్చిదిద్దాలని ఆదేశించారు. భవిష్యత్ అవసరాల కోసం కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియం.. ఎల్?బీ స్టేడియం.. సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలను ఆధునీకరించాలని పేర్కొన్నారు.

ఈ క్రీడాశాఖ సమీక్షలో మంత్రులు వాకిటి శ్రీహరి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ (శాట్స్) చైర్మన్ శివసేనా రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు సహా పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఇటీవల ప్రభుత్వ సలహాదారు పదవికి రాజీనామా చేసి రాజ్యసభ అభ్యర్థిత్వం కోసం నామినేషన్ వేసిన వేం నరేందర్ రెడ్డి కూడా హాజరయ్యారు.

# మహిళ తన శక్తిని గుర్తిస్తేనే సమాజం గౌరవిస్తుంది

ప్రొఫెసర్ వి. శోభ

పీపుల్స్‌డైరీ-హనుమకొండ : ఘంటసాల గంధర్వ గానామృత వేదిక ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి హనుమకొండలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని ఘనంగా నిర్వహించారు. వివిధ రంగాల్లో ఉత్తమ సేవలు అందిస్తున్న మహిళలని సన్మానించారు.

కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రొఫెసర్ వి. శోభ మాట్లాడుతూ మహిళల పట్ల సమాజంలో ఇప్పటికీ వివక్షత కనిపిస్తుందని, మహిళ తన అస్తిత్వాన్ని కాపాడుకోవాలని, విద్య ద్వారా, తమ చుట్టూ ఉన్న సమాజాన్ని అధ్యయనం చేయడం ద్వారా ఆత్మవిశ్వాసంతో నిలబడి ఆర్థిక స్వావలంబన సాధించి మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని ఉన్నారు. మహిళా శక్తి, నైపుణ్యం సమర్ధత కేవలం కుటుంబానికి పరిమితం కాకుండా సమాజ నిర్మాణంలో అన్ని రంగాల్లో సమాజ అభివృద్ధికి తోడ్పడుతుందని అన్నారు. తాను అబలననే తక్కువ భావన వీడి అవకాశాలు అందిపుచ్చుకోవాలని అన్నారు.


మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని గాయినీ గాయకులు ఆలపించిన పలు గేయాలు అతిధులను ఎంతగానో అలరించాయి. కార్యక్రమంలో సమాజంలో బాధ్యతాయుతమైన పాత్ర నిర్వహిస్తూ విశిష్ట సేవలు అందిస్తున్న మహిళలను సత్కరించి జ్ఞాపికలు అందజేశారు.

కార్యక్రమానికి మరో విశిష్ట అతిథిగా విచ్చేసిన ఏసీపీ విజయ్ కుమార్, పురుషోత్తం రిటైర్డ్ (డిఎఫ్ఓ), ఘంటసాల ఘనామృత వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు ఉపేందర్ మహేశ్వరం, ఉపాధ్యక్షురాలు డాక్టర్ బి రాధాదేవి, జి నరసింహారావు బిట్టవరం శ్రీధర్ స్వామి రవిబాబు పాండురంగారావు డాక్టర్ విజయలక్ష్మి శిరీష తదితరులు పాల్గొన్నారు.





# మామునూరు నాలుగో బెటాలియన్‌లో ఘనంగా అంతర్జాతీయ మహిళ దినోత్సవ వేడుకలు



**పీపుల్స్‌డైరీ-వరంగల్ :** మామునూరు నాలుగో బెటాలియన్ ఆవరణలో అంతర్జాతీయ మహిళ దినోత్సవమును ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమాండెంట్ డి.శివప్రసాద్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమాండెంట్ బెటాలియన్ లోని మినిస్ట్రీయల్ స్టాఫ్ లోని మహిళలను, బెటాలియన్ లో విధులు నిర్వహించే మహిళలను సన్మానించి, వారికి బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంను ఉద్దేశించి కమాండెంట్ మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారు, అలాగే నేటి సమాజంలో స్త్రీల పాత్ర చాలా కీలకంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ క్రిష్ణ ప్రసాద్ , రిజర్వ్ ఇన్స్పెక్టర్లు విజయ్, కార్తీక్,రవి,సర్వర్, వెంకటేశ్వర్లు,రాజ్ కుమార్,కృష్ణ, అధికారులు, మహిళా సిబ్బంది పాల్గొన్నారు.

పీపుల్స్ డైరీ
కరీంనగర్
మంగళవారం , 10 మార్చ్ 2026
సంపుటి : 18, సంచిక : 19


# వరంగల్ అభివృద్ధికి 5257 కోట్లు.. ప్రధాని మోదీకి పాలాభిషేకం



**హసన్ పర్తి, మార్చి 9 (పీపుల్స్ డైరీ) :** వరంగల్ మహానగర అభివృద్ధికి అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్ పథకానికి రూ. 5257.20 కోట్లు మంజూరు చేయడంపై భారతీయ జనతా పార్టీ నాయకులు ఆనందం వ్యక్తం చేశారు. హసన్ పర్తి మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు మారం తిరుపతి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో బీజేపీ నాయకులు కలిసి భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, 66వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి బన్న ప్రభాకర్ పాల్గొన్నారు. వరంగల్ నగర అభివృద్ధికి అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్ ప్రాజెక్టుకు అర్బన్ చాలెంజ్ ఫండ్‌తో పాటు విదేశీ సహాయం, కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల నిధులను కలిపి ఈ భారీ ప్రాజెక్టుకు నిధులు సమీకరించబడినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నగరాభివృద్ధికి కీలకమైన నిధులు అందిస్తున్నదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా తగిన సహకారం అందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు అమలుతో వరంగల్ మహానగర అభివృద్ధికి మేలు జరుగుతుందని, ప్రజలు అభివృద్ధి కోరుకుంటూ బీజేపీ వైపు ఆకర్షితులవుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మారుపెల్లి రామచంద్రరెడ్డి, పెంబర్తి సర్పంచ్ తాళ్లపెల్లి కుమారస్వామి, మాజీ ఎంపీటీసీ పిట్టల కుమారస్వామి, మండల ప్రధాన కార్యదర్శులు చల్పూరి శంకర్, కోయడ రాజు, మండల ఉపాధ్యక్షులు బలగాని రవీందర్, కార్యదర్శి దాది మధుసూదన్, నాయకులు గుర్రాల చంద్రమౌళి, గంట సత్యం, చకిలం రాజేశ్వరరావు, పెద్దమ్మ శ్రీనివాస్, శీలం బిక్షపతి, లింగయ్య, ఇమ్మడి కరుణాకర్, కందుకూరి శ్రీకాంత్, మోడం రమేష్, తిప్పన్నా, శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా హక్కుల కోసం ప్రతి ఒక్కరు పోరాడాలి

**ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్.. రేగా కళ్యాణి**

**ఏటూరునాగారం మార్చి 9 (పీపుల్స్ డైరీ)** మహిళా హక్కుల కోసం ప్రతి ఒక్కరు పోరాడాలని ములుగు జిల్లా మార్కెట్ కమిటీ చైర్పర్సన్ సూచించారు. సోమవారం తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ ఏటూరునాగారం మండల కమిటీ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఏటూరునాగారం పాఠశాలలో మండల కమిటీ కార్యదర్శి చిలుక రాజు పద్మశ్రీ అధ్యక్షతన అంతర్జాతీయ మహిళా దినోత్సవం సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళా ఉపాధ్యాయులకి ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకోనీ వస్తే మంత్రి దృష్టికి తీసుకోని వెళ్లి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తాను అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అకాడమిక్ మానిటరింగ్



ఆఫీసర్ శ్యామ్ సుందర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ విద్యాలో మహిళా ఉపాధ్యాయుల పాత్ర చాలా గొప్పది అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జీసీడిఓ రజిత మాట్లాడు తూ.. బాలికల విద్యలో కేజీబీవీ పాఠశాల కృషి సేవలు మరువలేనివి అన్నారు. కన్నాయి గూడెం మండల విద్యాశాఖఅధికారి వాసం సాంబశివరావు మాట్లాడుతూ ప్రతి మహిళా ఉపాధ్యాయురాలు ఏజెన్సీ విద్యా బలోపేతం కోసం కృషి చెయ్యాలన్నారు. సమావేశం అనంతరం అరవై మంది మహిళా ఉపాధ్యాయులకు సన్మానం చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీపీటీఎఫ్ రాష్ట్ర నాయకులు దిలీప్, జిల్లా అధ్యక్షులు పాల ఉప్పస్వామి, ప్రధాన కార్యదర్శి పల్లె నాగరాజు, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు.. బడుగు రాజు, భూక్యా సారంగపాణి, మండల నాయకులు జాకిర్ అలీ, తన్విర్, బాలు రాజు పాల్గొన్నారు.

# మహిళల పాత్ర అభివృద్ధిలో అమూల్యం: పోలేపాక అశోక్



**హసన్ పర్తి, మార్చి 9 (పీపుల్స్ డైరీ) : మండల పరిధిలోని** గ్రేటర్ మున్సిపాలిటీ 65వ డివిజన్‌లో ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 65వ డివిజన్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పోలేపాక అశోక్ వివిధ గ్రామాల మహిళలను శాలువాలతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లా డుతూ మహిళలే కుటుంబాని కి, సమాజానికి బలమని పేర్కొన్నారు. మహిళల త్యాగం, కృషి, ప్రతిభ వల్లే సమాజం ముందుకు సాగుతోందని అన్నారు. ప్రతి మహిళ గౌరవంతో, సమాన హక్కులతో జీవించే సమాజాన్ని నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు. కుటుంబం మరియు సమాజ అభివృద్ధిలో మహిళలు తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని కోరారు. ఈ కార్యక్రమంలో 65వ డివిజన్ అధ్యక్షులు అయ్యల రామ్‌రెడ్డి, వర్ధన్నపేట కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు ఆవుల పవన్ కళ్యాణ్, దేవన్నపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీపతి మల్లేశం, హసన్‌పర్తి మండల యువ నాయకులు, లౌడియా తిరుపతి తండా ఇంద్రమ్మ కమిటీ సభ్యులు, సుబ్బయ్యపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు పుట్ట సురేందర్, వస్కుల చిరంజీవి, కొక్కిరాల రాజు, దేవన్నపేట మహిళా అధ్యక్షులు జన్ను పరంజ్యోతి, సందెల సరోజన తదితరులు పాల్గొన్నారు.

# మహిళలను ఘనంగా సన్మానించిన ఎస్ టి యుఉపాధ్యాయ సంఘం నాయకులు

**ఏటూరు నాగారం మార్చి 9 (పీపుల్స్ డైరీ) :** ఎస్ టి యు టి ఎస్ ఏటూరు నాగారం మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి అడప రాజేందర్, వాంకుడోత్ రాంబాబు గార్ల ఆధ్వర్యంలో మార్చి 08 అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా ఉపాధ్యాయులకు మరియు నూతనంగా ఎన్నికైన మహిళా సర్పంచ్, వార్డు మెంబర్లకు మహిళా దినోత్సవం సందర్భంగా గౌరవంగా సన్మానించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంనకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎస్ టి యు టి ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు శిరుప సతీష్ కుమార్ మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో గొప్పదని ఆయన పేర్కొన్నారు. కుటుంబం, విద్య, ఉద్యోగం, సామాజిక సేవ వంటి అన్ని రంగాల్లో మహిళలు తమ ప్రతిభను చాటుకుంటూ దేశ ప్రగతికి ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నారని తెలిపారు అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి మంచర్ల టవీ వీరభద్రం మాట్లాడుతూ మహిళల సాధికారతతోనే సమాజం ముందుకు సాగుతుందని, మహిళలకు సమాన అవకాశాలు కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిధులుగా ఏటూరు నాగారం గ్రామ సర్పంచ్ కాకులమర్రి శ్రీలత – లక్ష్మన్ బాబు గారు హాజరై మాట్లాడుతూ ఆదివారం ఇంత మంచి కార్యక్రమం ఏర్పాటు చేసినందుకు ఎస్ టి యుమండల శాఖను



అభినందిస్తూ సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో ముఖ్యమని ఆమె పేర్కొన్నారు. మహిళలు అన్ని రంగాలలో ముందుకు సాగుతూ సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆమె ఆకాంక్షించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఉట్నూరి రాంబాబు, అసోసియేట్ అధ్యక్షులు పోతు రాజశేఖర్ జిల్లా అదనపు జనరల్ సెక్రటరీ బంగారు నాయుడు, ఎస్ టి యు మహిళా సభ్యులు స్వప్న , సుజాత, సంధ్యారాణి, సౌజన్య, స్రవంతి, హేమలత పాల్గొన్నారు. గుమ్మల రవీందర్, కన్నాయి గూడెం మండల అధ్యక్షులు నరిగే రమేష్, వాజేడు బాధ్యులు దాసుల నాగార్జున, రామదాసు వెంకటేష్ తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కేంద్రం పెంచిన గ్యాస్ సిలిండర్ ధరలను తక్షణమే తగ్గించాలి

- **సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బండారు రవికుమార్ డిమాండ్**

**ఏటూరు నాగారం మార్చి 9 (పీపుల్స్ డైరీ) :** కేంద్రం గ్యాస్ సిలిండర్ల ధరలను 60 రూపాయలు పెంచుతూ 60 వేల కోట్ల రూపాయల భారాన్ని ప్రజలపై వేయడాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బండారు రవికుమార్ డిమాండ్ చేశారు. ఇరాన్ పై ఇజ్రాయిల్ అమెరికా చేస్తున్న యుద్ధం పేరుతో చమురు నిల్వల కొరత ఉండనున్నదనే సాకుతో గ్యాస్ ధరలు పెంచడం వల్ల ఇతర నిత్యవసర వస్తువుల ధరలు పెరగనున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. పెంచినగ్యాస్ సిలిండర్ల ధరలను తక్షణమే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఏటూరు నాగారం లో ర్యాలీ నిర్వహించి వై జంక్షన్ లో రాస్తా రోకో చేశారు. అనంతరం దీనికి రవి కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ విశ్వ గురువును అని తనకు తాను చెప్పుకునే నరేంద్ర మోడీ యుద్ధాన్ని ఎందుకు ఆపలేకపోయారని దుయ్యబట్టారు. అమెరికా చెప్పు చేతల్లో మన దేశ సార్వభౌమ అధికారాన్ని తాకట్టు పెట్టారని విమర్శించారు. రానున్న రోజుల్లో ఇరాన్ పై యుద్ధం కొనసాగితే పెట్రోల్, డీజిల్ ధరలు కూడా పెంచనున్నారని చెప్పారు. బిజెపి ప్రభుత్వం గ్యాస్



ధరలను తక్షణమే ఉప సంహరించుకోవాలని రాష్ట్రవ్యాప్తంగా నిరసనలకు భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ పిలుపునిచ్చిందని పేర్కొన్నారు. అమెరికా ఏది చెబితే అది వినే విధంగా మన బలహీన ప్రధాని మోడీ వ్యవహరిస్తున్నారని విమర్శించారు. చమురు దిగుమతులు చేసుకోవద్దని అమెరికా అధ్యక్షుడు ట్రంపు చెపుతుండగా ఆయనకు మోడీ మోకరిలుతున్నారని అన్నారు. ఈ విషయాలను గ్రహిస్తూ ఉన్న దేశ ప్రజలు ఆర్ఎస్ఎస్, బీజేపీ నాయకులను నిలదీయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు సుడి కృష్ణా రెడ్డి, జిల్లా కార్యదర్శి సాంబశివ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి దావూద్, తుమ్మల వెంకటరెడ్డి, రత్నం రాజేందర్, వాసు, చిట్టిబాబు, రఘుపతి, జిల్లా కమిటీ సభ్యులు మల్లారెడ్డి, ప్రవీణ్, తోకల రవి, రమేష్, దేవయ్య, సౌమ్య తదితరులు పాల్గొన్నారు.

# ముల్కనూర్‌లో టీ20 ప్రపంచకప్ విజయోత్సవాలు



**భీమదేవరపల్లి మార్చి 9 (పీపుల్స్ డైరీ ) :** భారత క్రికెట్ జట్టు మూడోసారి టీ20 ప్రపంచ కప్‌ను కైవసం చేసుకోవడంపై మండలంలోని ముల్కనూర్ గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ చారిత్రాత్మక విజయాన్ని పురస్కరించుకుని యువత, క్రీడాభిమానులు భారీ ఎత్తున సంబరాలు జరుపుకున్నారు. గ్రామంలోని అంబేద్కర్ చౌరస్తా వద్దకు చేరుకున్న యువత, టపాసులు కాల్చుతూ, కేరింతలు కొడుతూ ఆనందోత్సాహాల మధ్య వేడుకలు నిర్వహించారు. ఒకరికొకరు స్వీట్లు తినిపించుకుంటూ విజయోత్సవ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. జాతీయ జెండాలను చేతబూని "భారత్ మాతా కీ జై" అంటూ నినాదాలు చేయడంతో చౌరస్తా మార్మోగిపోయింది. ఈ సందర్భంగా యువత మాట్లాడుతూ, భారత జట్టు అద్భుత ప్రదర్శనతో దేశానికి గర్వకారణంగా నిలిచిందని, ఈ విజయం ప్రతి భారతీయుడికి స్ఫూర్తిదాయకమని హర్షం వ్యక్తం చేశారు. ఈ విజయవాత్సవ కార్యక్రమంలో జక్కుల అనిల్ యాదవ్, గౌడ చంద్రబాబు, తాళ్లపల్లి మధుకర్, చొక్కా రెడ్డి, మహమ్మద్ తకిల్, సుతారి రంజిత్, ఘనబోయిన శ్రావణ్, యువకులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు షూ పంపిణీ



**సైదాపూర్ మార్చి 9 ( పీపుల్స్ డైరీ) :** ప్రాథమిక పాఠశాల రాయికల్ లో ప్రీ ప్రైమరీ విద్యార్థులకు ప్రభుత్వం అందజేసిన షూ పంపిణీ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు బొంగాని రమేష్, అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ శ్రీమతి చాడ అఖిల పాల్గొని విద్యార్థులకు షూ అందజేసి, విద్యార్థులందరూ పాఠశాలలో ప్రభుత్వం కల్పించే సౌకర్యాలు అన్నింటిని వినియోగించుకొని చదువులో రాణించాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎం .అనిత రాణి వార్డుమెంబర్ కె. సాంబరాజు , ఉపాధ్యాయులు ఏ.సంపత్ రెడ్డి తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎస్సీ ఎస్టీ అభివృద్ధి సంఘం రాష్ట్ర అధ్యక్షుడుగా డాక్టర్ కిషన్ రావు ఎన్నిక

**సైదాపూర్ మార్చి 9 ( పీపుల్స్ డైరీ) :** తెలంగాణ ఎస్సీ ఎస్టీ డెవలప్మెంట్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షుడిగా సీనియర్ అంబేద్కర్ వాది అడ్వకేట్ డాక్టర్ కలకోటి కిషన్ రావు ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కరీంనగర్లో జరిగిన రాష్ట్ర విస్తృతస్థాయి సమావేశంలో కిషన్ రావు గత 40 సంవత్సరాలుగా అంబేద్కర్ వాదిగా చేసిన పలు సేవలను గుర్తించి రాష్ట్ర అధ్యక్షుడుగా ఎన్నుకున్నారు. డాక్టర్ కిషన్ రావు ఎల్ఐసి లో గత 40 సంవత్సరాలుగా అభివృద్ధి అధికారిగా



కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాలలో పనిచేశారు అన్ని వర్గాల ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉండి అంబేద్కర్ భావజాలాన్ని ప్రచారం చేస్తూ రచయితగా అనేక పుస్తకాలు రచించారు. కళారంగంలో కూడా ప్రావీణ్యం కలిగి గిన్నిస్ బుక్ లో కూడా స్థానం సంపాదించారు. ఈ సందర్భంగా కిషన్ రావు ను సైదాపూర్ మండల అంబేద్కర్ వాదులు, ఉద్యమకారులు, బిసి, ఎస్సి ,ఎస్టి మరియు మైనార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు .

# ఫైర్ డిపార్ట్మెంట్ అధికారులు అవగాహనా సదస్సు

**వాక్సాప్ పాఠశాల విద్యార్థులకు జమ్మికుంట..**



**జమ్మికుంట: ఫిబ్రవరి 9 పీపుల్స్ డైరీ :** వాక్సాప్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో ఫైర్ సర్వీస్ విభాగం అధికారులు విద్యార్థులకు అవగాహనా సదస్సు ను నిర్వహించారు . ఈ సందర్భంగా అగ్ని ప్రమాదాల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, భద్రతా చర్యలు మరియు రక్షణ పద్ధతుల గురించి విద్యార్థులకు విపులంగా అవగాహన కల్పించారు. అగ్ని ప్రమాదాలు ఎలా సంభవిస్తాయి, వాటిని ఎలా నివారించాలి, అత్యవసర పరిస్థితుల్లో ఎలా స్పందించాలి వంటి విషయాలను ప్రాక్టికల్ డెమోతో వివరించారు ఈ కార్యక్రమంలో జమ్మికుంట ఫైర్ స్టేషన్ అధికారి శ్రీనివాస్ మరియు వాక్సాప్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ సమల ప్రతాప్ రెడ్డి, ప్రిన్సిపాల్ అనుగు రమణ రెడ్డి, డైరెక్టర్ సమల వెంకట్ రెడ్డి పాల్గొన్నారు. విద్యార్థులు ఈ కార్యక్రమం ద్వారా భద్రతా అంశాలపై మంచి అవగాహన పొందారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన అధికారులకు స్కూల్ యాజమాన్యం అభినందిస్తూ, ఫైర్ సర్వీస్ విభాగానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# సాయిబాబా దేవాలయంలో మెగా కంటి వైద్య శిబిరం

**52 మందికి ఉచిత కంటి శస్త్రచికిత్సలు**



**ఏటూరునాగారం, మార్చి 9 (పీపుల్స్ డైరీ) :** మండల కేంద్రంలోని సాయిబాబా దేవాలయ ఫంక్షన్ హాల్లో సోమవారం మెగా ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. దేవాలయ కమిటీ చైర్మన్ పెండ్యాల ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన ఈ శిబిరానికి ఎస్సై బి. మహేష్ ముఖ్యఅతిథిగా హాజరై, శిబిరాన్ని ప్రారంభించారు. శిబిరానికి వందలాది మందికి శంకర ఐ హాస్పిటల్ వైద్య బృందం ఆధ్వర్యంలో ఉచితంగా కంటి పరీక్షలతో పాటు బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించారు. వీరిలో 52 మందికి శస్త్రచికిత్సలు అవసరమని వైద్యులు నిర్ధారించారు. ఎంపికైనా రోగులందరినీ దేవాలయ కమిటీ ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన ప్రత్యేక బస్సులో హైదరాబాద్ లోని శంకర ఐ హాస్పిటల్ కు తరలించారు. హైదరాబాద్ కీ వెళ్లిన వారికి అక్కడ శంకర ఐ హాస్పిటల్ వారు ఉచితంగా భోజన, ప్రసతి సౌకర్యాలు కల్పించి, మంగళవారం శస్త్రచికిత్సలు నిర్వహిస్తారని, బుధవారం వీరందరినీ తిరిగి సురక్షితంగా ఏటూరునాగారానికి తీసుకురానున్నట్లు చైర్మన్ ప్రభాకర్ తెలిపారు. కంచి రామకోటి ట్రస్ట్ ద్వారా పూర్తి ఉచితంగా ఇటువంటి వైద్య సేవలు అందిం చడం గొప్ప విషయమని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఎస్సై మహేష్ మాట్లాడుతూ.. పేద ప్రజల కంటి వెలుగు కోసం దేవాలయ కమిటీ చేస్తున్న ఈ నిరంతర కృషి అభినం దనీయమని కొనియాడారు. గత 6 మాసాలుగా ప్రతి నెలా ఇటువంటి శిబిరాలు నిర్వహించడం వల్ల ఏజెన్సీ ప్రాంతంలోని ఎంతోమంది నిరుపేదలకు మేలు జరుగుతోం దన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు. వైద్య సిబ్బంది. గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వివో బిల్డింగ్ కు శంకుస్థాపన

**గ్రామ సర్పంచ్ దాసరపు సరోజన- రాజేంద్రప్రసాద్**



**వీణవంక మార్చ్ 9 ( పీపుల్స్ డైరీ) :** మండల కేంద్రంలో ఎన్నో ఏండ్లుగా ఎదురు చూస్తున్నా వివో బిల్డింగ్ కు శంకుస్థాపన చేయడం జరిగింది. ఎన్నో ఏళ్ల కల, కొన్ని రోజుల్లో సహకారం కాబోతుందని గ్రామ సర్పంచ్ దాసరపు సరోజన– రాజేంద్రప్రసాద్ ఆనందాన్ని వ్యక్తపరిచారు . హుజురాబాద్ ఉప ఎన్నిక సమయంలో వి ఓ బిల్డింగ్ కు శంకుస్థాపన చేసిన పనులు ప్రారంభానికి నోచుకోక,మళ్లీ మార్చి 9 సోమవారం భూమి పూజ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దాసారపు సరోజన రాజేంద్రప్రసాద్, ఉప సర్పంచ్ తాళ్లపల్లి మహేందర్, వార్డు సభ్యులు నీల శ్రీకాంత్, పి ఆర్ ఏ ఈ లోహిత్ రెడ్డి, ఏపీఎం సుధాకర్, గ్రామ కార్యదర్శి యశోద, సీసీలు ఆనంద్, ఘన శ్యామ్ ,3 వివో ల అధ్యక్షురాళ్ళు రోజా రాణి, సంధ్యారాణి, నీల పద్మ, వివోఏలు రాధా, స్వప్న, పద్మ,మహిళా సంఘం సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# హుజురాబాద్ ఏఎల్ఓగా చక్రధర్ రెడ్డి బాధ్యతల స్వీకరణ



**హుజురాబాద్ టౌన్ మార్చి 09 (పీపుల్స్ డైరీ) :** హుజురాబాద్ అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ గా చక్రధర్ రెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ గా పనిచేసిన చందనను విధులలో నిర్లక్ష్యం వహించినందుకు సస్పెండ్ చేసిన విషయం విదితమే. ప్రస్తుతం కరీంనగర్ లేబర్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్న ఆయనను హుజురాబాద్ ఇంచార్జ్ ఏఎల్ఓగా నియమిస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నేపథ్యంలో ఆయన నేడు కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం చక్రధర్ రెడ్డి మాట్లాడుతూ కార్యాలయంలో కార్మికుల సంక్షేమానికి సంబంధించిన ఏ ఒక్క ఫైల్ ను పెండింగ్ లో ఉంచకుండా సత్వరం పరిష్కరిస్తామని వాగ్దానం ఇచ్చారు. ప్రభుత్వ పథకాలు లబ్ధి కోసం కార్మికులు దలారులను ఆశ్రయించి మోసపోవద్దని నేరుగా కార్యాలయాన్ని సంప్రదించి తమ సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. కార్మిక శాఖ ద్వారా అందే ప్రయోజనాలను అరుహులైన ప్రతి ఒక్కరికి పారదర్శకంగా అందజేస్తామని ఆయన స్పష్టం చేశారు.

# పాడి పశువుల రైతులు ఉచిత పశు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**కమలాపూర్ మార్చు 9 (పీపుల్స్ డైరీ) :** కమలాపూర్ మండల వ్యాప్తంగా పాడి రైతులు ఆవులు,ఎద్దులు, దూడలు మరియు గేదెలకు రేపటినుండి అనగా తేదీ 10 మార్చి 2026 నుండి మండలంలోని అన్ని గ్రామాలలో పశు వైద్య మరియు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచితంగా పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయబడుతుందని, మండల పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కమలాపూర్ పశు వైద్య అధికారులు అరుకాల బాలకృష్ణ, డా,, కే, ప్లవన్ మంజుందర్, డా,, వి,విక్రం తెలిపారు. ఏ రోజు ఏ గ్రామం అనేది తెలియజేస్తూ ఒక రోజు ముందు ఆయా గ్రామంలో చాటింపు కానీ మైకు ద్వారా గాని తెలియజేయడం జరుగుతుందని పశువుల గుర్తింపు సంఖ్య నమోదు నిమిత్తం రైతులు ఆధార్ కార్డు, ఫోన్ వెంట తీసుకొని రావాలని, ఈ సందర్బంగా తెలిపారు. పశువులకు ఏ విధమైన జబ్బులు వచ్చిన భవిష్యత్తులో రాకుండా ఉండాలన్నా పశు వైద్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఈ ఉచిత పశు వైద్య శిబిరాన్ని కమలాపూర్ మండల పరిధిలోని అన్ని గ్రామాల రైతులు ఈ ఉచిత శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు.

# కాళ్లు మొక్కుతా సారు మా ప్రజలకు నీళ్లు ఇవ్వండి

- **మాజీ గ్రంథాలయ చైర్మన్ భాస్కర్ యాదవ్**
- **మేడ్చల్ లో సమస్యలు పరిష్కరించాలని బీఆర్ఎస్ నాయకుల నిరసన**



**మేడ్చల్ మార్చ్ 09 (పీపుల్స్ డైరీ):-** మేడ్చల్ పట్టణంలో తీవ్రంగా ఉన్న తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ నాయకులు ఖాళీ బిందెలు, కుండలతో నిరసన కార్యక్రమం చేపట్టారు. పట్టణంలో రోజురోజుకు పెరుగుతున్న నీటి కొరతతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన తెలిపారు. నీ కాళ్ళు మొక్కుతా సారు మా మేడ్చల్ ప్రజలకు నీళ్లు ఇవ్వండి అంటూ జీహెచ్ఎంసీ అధికారి కాళ్లు మొక్కి వేడుకున్నారు మేడ్చల్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ జిల్లా గ్రంథాలయాల చైర్మన్ భాస్కర్ యాదవ్ . మేడ్చల్ , పూడూరు – కిష్టాపూర్ డివిజన్ ల పరిధిలో మేడ్చల్ పట్టణంతో పాటు కాలనీల్లో, గ్రామాల్లో తీవ్ర నీటి ఎద్దడిని నిరసిస్తూ పలు కాలనీల మహిళలు, పార్టీ నాయకులు మేడ్చల్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు భాస్కర్ యాదవ్ ఆధ్వర్యంలో పట్టణంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. ప్రధాన వీధుల నుండి మేడ్చల్ సర్కిల్ కార్యాలయం వరకు ర్యాలీ చేపట్టి కార్యాలయం ముందు బైఠాయించి ఆందోళన చేశారు. నీటి సమస్య తీర్చాలంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సుధాంశ్ కాళ్లు మొక్కి నీటి సమస్య తీర్చాలంటూ భాస్కర్ యాదవ్ వేడుకున్నారు. అనంతరం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు, నాయకులు పట్టణంలో నీటి సమస్య, డ్రైనేజీ , ఇతర సమస్యలు వివరించి పరిష్కరించాలని వేడుకున్నారు. ప్రజల ఇబ్బందులను వెంటనే గుర్తించి తాగునీటి సరఫరా మెరుగుపరచాలని ఆయన కోరారు. మీడియాతో మాట్లాడుతూ 297, 298 డివిజన్ ల పరిధిలోని ప్రజలు నీళ్ల కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ముఖ్యంగా మేడ్చల్ పట్టణంలోని కాలనీల్లో మార్చి నెలలోనే నీటి ఎద్దడి తీవ్రంగా ఉందన్నారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో మహిళల ఇంటి వద్దకే నీళ్లు వచ్చాయని, గత ముఖ్యమంత్రి కేసీఆర్ మిషన్ భగీరథతో వేసవిలోనూ నీటి ఇబ్బంది లేకుండా ప్రతీ ఇంటికి నీరు అందించారని నాడు పుష్కలంగా వచ్చిన గోదావరి జలాలు నేడు కాంగ్రెస్ ప్రభుత్వం లో ఎందుకు రావడం లేదో చెప్పాలని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలనలో రోడ్లపై మురుగు నీరు పొంగిపొర్లుతుంది తప్ప ప్రజల దాహార్తి తీరడం లేదన్నారు. మేడ్చల్ మున్సిపాలిటీని జీహెచ్ఎంసీ లో కలిపే నాటికి రూ.30 కోట్ల ఆదాయం ఉన్నదని కానీ నేడు పారిశుధ్య సమస్య తీర్చాలని అధికారులను వేడుకున్నా డబ్బులు లేవంటూ పనులు చేయడం లేదన్నారు.

## జలమండలిని ముట్టడిస్తాం

జీహెచ్ఎంసీ అధికారులు, ప్రభుత్వం మేడ్చల్ ప్రజల నీటి ఇబ్బందులను వారం రోజుల్లో తీర్చకపోతే మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి నేతృత్వంలో నగరంలోని జలమండలి కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. అధికారులు వెంటనే స్పందించి మేడ్చల్ సర్కిల్ పరిధిలో నెలకొన్న మంచినీరు, పారిశుద్యం, ఇతర సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కోఆప్షన్ సభ్యులు అకిటి నవీన్ రెడ్డి, తుడం గణేష్, నాగరాజు, సందీప్ గౌడ్, విష్ణు చారి, మల్లికార్జున స్వామి, బిఆర్ఎస్వి జిల్లా అధ్యక్షులు ప్రభాకర్, శంకర్, నాయకులు, కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

# సి ఆర్ ఆర్ నిధులతో సిసి రోడ్ల పనులు

**బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు & మండల ఇంచార్జి ఇర్సవడ్ల వెంకన్న ఆధ్వర్యంలో**



మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఆదేశాలమేరకు, ములుగు డీసీసీ అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనలమేరకు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు & మండల ఇంచార్జి ఇర్సవడ్ల వెంకన్న ఆధ్వర్యంలో మంత్రి సీతక్క చొరవతో ఇటీవల ఏటూరునాగారం మండలం కు 8.5 కోట్ల సి ఆర్ ఆర్ నిధులు మంజూరైనటువంటి సీసీ రోడ్స్ ఢ సైడ్ డ్రైనేజీ పనులలో భాగంగా ఏటూరు నాగారం మండలం, శివపూర్ గ్రామం లో 80 లక్షల ( సిఆర్ఆర్ నిధులు) రూపాయలతో మంజూరైన నూతన సీసీ రోడ్లు ఢ సైడ్ డ్రైనేజీ పనులను పలకాయ కొట్టి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం ప్రారంభించారు. శివపూర్ సీసీ రోడ్లు మరియు సైడ్ డ్రైనేజీ పనుల అభివృద్ధి అభ్యున్నతకై అధిక నిధులు మరియు మారుమూల గ్రామాల అభివృద్ధికి పెద్దపీట వేస్తున్న మంత్రి వర్యులు సీతక్క కృషి పట్ల అభినందనలు, కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గుడ్ల దేవేందర్, మండల నాయకులు చిటమట రఘు, మండల ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్య, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ లాల్ మహ్మద్, గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, సర్పంచ్ జబ్బ సరోజ, మాజీ పిఎసిఎస్ డైరెక్టర్ ఢ ఉపసర్పంచ్ వంగపండ్ల సరిత–రవి, వార్డు సభ్యులు దనసరి సుగుణ, రేగ సరిత, దనసరి సంధ్య, పెంచికల శిరీష, ఆత్మ డైరెక్టర్ దుబ్బాక రాకేష్ రెడ్డి,ఈసం బిక్షపతి, గ్రామ కమిటీ అధ్యక్షులు గద్దరాజు,రేగ సాగర్, నర్సక్క, గోగుపల్లి అధ్యక్షులు సుంకరి సుధాకర్, కల్తీ యాదగిరి, దనసరి చందు, కామల్ల కుమార్, ఈసం స్వామి, లక్ష్మణ్, ఈసం మహేష్, యాస నాగిరెడ్డి, వట్టం అమృత, జంగారెడ్డి, కన్నబోయిన సాంబరాజు, రామచందర్, ఒరే రవి,సత్యం తదితరులు పాల్గొన్నారు..

# అపర బద్రాద్రి దేవస్థానంలో అవకతవకలు

**ఘాటుగా స్పందించిన చైర్మన్ ఇంగిలే రామారావు**

- **కలెక్టర్, ధర్మాదాయశాఖ డిప్యూటీ కమిషనర్, అసిస్టెంట్ కమిషనర్‌కు వినతిపత్రం**



**ఇల్లంతకుంట , మార్చి 9 : పీపుల్స్ డైరీ :** ఇల్లంతకుంటలోని అపర బద్రాద్రిగా ప్రసిద్ధి చెందిన శ్రీ సీతారామ చంద్రస్వామి దేవస్థానంలో జరుగుతున్న అక్రమాలు, అవకతవకలపై దేవస్థానం పాలకవర్గం సోమవారం కరీంనగర్ జిల్లా కలెక్టర్‌తో పాటు వరంగల్ ధర్మాదాయశాఖ డిప్యూటీ కమిషనర్, అసిస్టెంట్ కమిషనర్‌లను కలిసి వినతిపత్రం సమర్పించింది. దేవస్థానం వ్యవహారాలపై వెంటనే విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ సందర్భంగా దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు మాట్లాడుతూ అపర బద్రాద్రి దేవస్థానానికి శాశ్వత కార్యనిర్వాహణ అధికారిని నియమించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ప్రస్తుతం దేవస్థానానికి సంబంధించిన పలు అంశాల్లో పారదర్శకత లేకపోవడంతో భక్తులు, గ్రామస్తులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. దేవస్థానానికి చెందిన స్థలాలను లీజుకు ఇస్తూ ఆలయ ఆదాయానికి గండి కొడుతున్నారని ఆయన ఆరోపించారు. అలాగే లడ్డు, పులిహోర తయారీ పనులను సంవత్సరాలుగా ఒకే వ్యక్తికి అప్పగించడం వల్ల నాణ్యత లోపించిందని భక్తులు చెబుతున్నారని తెలిపారు. అలాగే ఆలయ ఆవరణలో జరిగే వివాహ కార్యక్రమాలకు సంబంధించి అధికారిక రసీదులు ఇవ్వకుండా ఇష్టానుసారంగా డబ్బులు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయని చెప్పారు. దీనివల్ల ఆలయ ప్రతిష్ఠ దెబ్బతింటోందని అన్నారు. ఇదిలా ఉండగా దేవస్థానానికి చెందిన షాపింగ్ కాంప్లెక్స్ పూర్తిగా కూలిపోయినా పునర్నిర్మాణంపై ఈవో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండి పడ్డారు. సుమారు రూ.10 లక్షల వరకు నిధులు వచ్చినప్పటికీ పనులు ముందుకు సాగకుండా అడ్డుకుంటున్నారని ఆరోపిం చారు. అదేవిధంగా పోలీస్ స్టేషన్ నుండి వచ్చిన ఆదాయం, తహసీల్దార్ కార్యాల యం నుండి వచ్చిన రూ.11,649 ఆదాయానికి సంబంధించిన వివరాలు కూడా వెల్లడించడం లేదని తెలిపారు. 2024--25 సంవత్సరానికి సంబంధించిన మహోత్స వాల హుండీ లెక్కలు కూడా ఇప్పటివరకు భక్తులకు, కమిటీకి తెలియజేయలేదని అన్నారు. దేవస్థానం కమిటీ నిర్ణయాలను పక్కన పెట్టి, కమిటీకి ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఇద్దరు అధికారులు వాళ్లదే అన్నట్టుగా ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ ఆలయ ప్రతిష్ఠను దెబ్బతీస్తున్నారని చైర్మన్ తీవ్రంగా మండిపడ్డారు .ఈ పరిస్థితులు భక్తులకు, గ్రామస్తులకు తీవ్ర అసౌకర్యాన్ని కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. అందువల్ల దేవస్థానంలో జరుగుతున్న వ్యవహారాలపై ఉన్నతాధికారులు వెంటనే స్పందించి పూర్తి స్థాయి విచారణ జరిపించాలని, అక్రమాలకు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని దేవస్థానం పాలకవర్గం జిల్లా కలెక్టర్‌తో పాటు వరంగల్ ధర్మాదాయశాఖ డిప్యూటీ కమిషనర్, అసిస్టెంట్ కమిషనర్‌లను కోరింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సిబ్బంది పాల్గొన్నారు.

# గిరిజన దర్బార్ లో సమర్పించిన దరఖాస్తులకు సత్వరమే పరిష్కరించాలి

**ప్రాజెక్ట్ ఆఫీసర్ ఐటీడీఏ**



**ఏటూరు నాగారం మార్చి 9 (పీపుల్స్ డైరీ) :** ఐటీడీఏ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన గిరిజన దర్బార్ లో బాగం గా ప్రజా పాలన నిర్వహించడం జరిగింది. ఈ ప్రజాపాలన లో గిరిజనుల నుండి వచ్చిన వినతులను స్వయంగా స్వీకరించి సమస్యలను త్వరితగతిన పరిష్కారం చూపాలని సంబంధిత సెక్టార్ అధికారులకు గౌరవ ప్రాజెక్ట్ అధికారి ఆదేశించినారు. ఈ గిరిజన దర్బార్ లో వివిధ మండలాల నుండి వచ్చిన గిరిజనులు (10) దరఖాస్తులు జె.వసంత రావు అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ కి మరియు డి.జేనార్దన్ డిప్యూటి డైరెక్టర్ కి స్వయంగా గిరిజనులు సమర్పించడం జరిగింది. లక్ష్మి దేవి పేట గ్రామం వెంకటాపురం మండలం ములుగు జిల్లా నుండి ఎస్టి కార్పరేషన్ లోన్ మంజూరి చేయుట గూర్చి దరకాస్తు చేసినారు. భూపతి పురం గ్రామం తాడ్వాయి మండలమ నుండి జిఎన్ఎం ఉద్యోగం ఇప్పించుట గూర్చి దరకాస్తు చేసినారు. పేరూరు గ్రామం వాజేడు మండలం నుండి బ్యాంక్ లోన్ ఇప్పించుట గూర్చి దరకాస్తు చేసినారు. చిన్నబోయిన పల్లి (పెద్ద వెంకటాపురం) ఏటూర్ నాగారం మండలం నుండి మోటర్ సైకిల్ ఆక్సిడెంట్ అయినది హన్మకొండలో చికిత్స జరిగింది, ట్రైబల్ రిలీఫ్ ఫండ్ నుండి ఆర్దిక సహాయం చేయుట గూర్చి దరకాస్తు చేసినారు. మల్లూరు గ్రామం మంగపేట మండలం నుండి ఇందిరమ్మ ఇల్లు మంజూరి చేయుట గూర్చి దరకాస్తు చేసినారు. నామాల పాడు గ్రామం బయ్యారం మండలం మహబూబాబాద్ జిల్లా నుండి మా స్వాధీనం లో ఉన్నటువంటి వ్యవసాయ భూమిలో ఏకలవ్య పాఠశాల నిర్మించినారు. మాకు జీవనోపాధిగా గవర్నమెంట్ జాబ్ ఇస్తామని చెప్పి అవుట్సోర్సింగ్ లో వంట పోస్టు ఇప్పించినారు మా చదువుకు తగ్గ గవర్నమెంట్ పోస్టు ఇప్పించగలరని దరకాస్తు చేసినారు. జంగాల పల్లి గ్రామం వాజేడు మండలం నుండి గిరివికాసం బోరు మంజూరి చేయుట గూర్చి దరకాస్తు చేసినారు. నాగారం గ్రామం వాజేడు మండలం నుండి నాగారం గ్రామస్తులు (19) మంది బోరు మరియు కరెంట్ మంజూరి చేయుట గూర్చి దరకాస్తు చేసినారు. రొయ్యూరు గ్రామం ఏటూర్ నాగారం మండలం నుండి 1వ వార్డు లో మొరం మట్టి పోయించుట గూర్చి దరకాస్తు చేసినారు. కమలాపురం గ్రామం మంగపేట మండలం నుండి బోరు వేసుకొనుటకు ఫారెస్ట్ అధికారుల దగ్గర పర్మీషణ్ ఇప్పించుట గూర్చి దరకాస్తు చేసినారు. సోమవారం సమర్పించిన దరఖాస్తులను స్వీకరించిన ఏపీఓ వసంతరావు శాఖలకు చెందిన అధికారులను సత్వరమే సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం లో కే.క్రాంతి కుమార్ డిప్యూటి డి.ఎం.హెచ్.వో, ఏ.అనిల్ డిప్యూటి తహసిల్దార్ (ఎస్.డి.సి), బి.రాహుల్ డిప్యూటి తహసిల్దార్, వి.శ్రీనివాస్ ఆఫీస్ మేనేజర్, కే. శ్రీరిష్ టెక్నికల్ ఆఫీసర్, యం.కొండల్ రావు జె.డి.యం., ఆర్.మహేందర్ ప్రోగ్రాం ఆఫీసర్ డిప్యూటి డి.ఎం. హెచ్.వో., కొమురం ప్రభాకర్ పేసా కో–ఆర్డినేటర్, ఎస్ . జగన్ మోహన్ రెడ్డి ప్రిన్సిపాల్ ఆర్ ఐ టి ఐ, తదితర సంబందిత అధికారులు గ్రీవెన్స్ సెల్ లో పాల్గొన్నారు.

# ఆడబిడ్డల కన్నీళ్లు మీకు మంచిది కాదు: ప్రభుత్వానికి కవిత వార్నింగ్

- ఖమ్మం వెలుగుమట్ల నిర్వాసితులను పరామర్శించిన కవిత
- టూరిస్ట్‌గా రాలేదు, సమస్య పరిష్కారమయ్యేవరకూ పోరాడతానని వెల్లడి
- కూల్చిన చోటే ఇళ్లు కట్టివ్వాలని ప్రభుత్వానికి డిమాండ్
- పేదల పక్షాన నిలబడి ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తానని స్పష్టీకరణ

ఖమ్మం జిల్లా వెలుగుమట్లలో ఇళ్ల కూల్చివేతల బాధితులను తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఇవాళ పరామర్శించారు. ఇళ్లు కోల్పోయి కన్నీరు పెట్టుకుంటున్న మహిళలను చూసి ఆమె చలించిపోయారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. ఆడబిడ్డల దుఃఖం, వారి కన్నీళ్లు ప్రభుత్వానికి మంచిది కాదని హెచ్చరించారు. "నేను టూరిస్ట్‌ను కాదు. మీ సమస్యకు పరిష్కారం చూపేవరకూ ఇక్కడే ఉండి పోరాడతా" అని కవిత బాధితులకు భరోసా ఇచ్చారు. జిల్లా కలెక్టర్, మంత్రులు తక్షణమే వెలుగుమట్లకు వచ్చి బాధితులతో మాట్లాడి, వారి సమస్యలకు పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. పేదల ఇళ్లపై బుల్డోజర్లు పంపడం అన్యాయమని మండిపడ్డారు. కొన్ని రాజకీయ పార్టీలు ఈ దుఃఖాన్ని కూడా రాజకీయం కోసం వాడుకుంటున్నాయని ఆమె ఆరోపించారు. గతంలో బీఆర్ఎస్ వాళ్లు కూడా ఇళ్లు కూల్చడానికి ప్రయత్నాలు చేశారని కవిత అన్నారు. ఎక్కడైతే ఇళ్లు కూల్చివేశారో అక్కడే తిరిగి స్థలాలు ఇచ్చి, ప్రభుత్వమే ఇళ్లు నిర్మించి



ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు. బాధితులకు న్యాయం జరిగే వరకు, సమస్యకు శాశ్వత పరిష్కారం దొరికేంత వరకు ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తానని కవిత స్పష్టం చేశారు.

# బీఆర్ఎస్‌తో పొత్తు ప్రసక్తే లేదు.. తేల్చి చెప్పిన తెలంగాణ బీజేపీ చీఫ్

- బీఆర్ఎస్‌తో ఎలాంటి పరిస్థితుల్లోనూ పొత్తు ఉండదన్న రాంచందర్‌రావు
- రాష్ట్రాన్ని కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఎంఐఎంకు ధారాదత్తం చేస్తున్నాయని ఆరోపణ
- మధ్యప్రాచ్య ఉద్రిక్తతలతో దేశంలో చమురు కొరత రాదని భరోసా
- మోదీ ప్రభుత్వం 47 దేశాల నుంచి చమురు కొనుగోలు చేస్తోందని వెల్లడి

భారత్ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్)తో ఎలాంటి పరిస్థితుల్లోనూ పొత్తు పెట్టుకునే ప్రసక్తే లేదని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు తేల్చిచెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌ను గద్దె దించడానికి ఈ రెండు పార్టీలు



కలుస్తాయంటూ వస్తున్న ఊహాగానాలకు ఆయన తెరదించారు. ఈ ప్రచారాన్ని ప్రజలు నమ్మవద్దని కోరారు. హైదరాబాద్ నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆదివారం పలువురు బీఆర్ఎస్ నేతలకు ఆయన కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రామచందర్ రావు మాట్లాడుతూ.. గతంలో బీఆర్ఎస్, ఇప్పుడు కాంగ్రెస్.. రెండు పార్టీలూ తెలంగాణను, హైదరాబాద్ నగరాన్ని ఎంఐఎంకు అప్పగిస్తున్నాయని తీవ్రంగా విమర్శించారు. ఈసారి ప్రజలు బీజేపీకి అవకాశం ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. మధ్యప్రాచ్యంలో నెలకొన్న యుద్ధ వాతావరణాన్ని చూపి దేశంలో చమురు కొరత వస్తుందంటూ కాంగ్రెస్ పార్టీ భయాందోళనలు సృష్టిస్తోందని రామచందర్ రావు మండిపడ్డారు. దేశంలో చమురు కొరత వచ్చే అవకాశమే లేదని ఆయన భరోసా ఇచ్చారు. 2014కు ముందు భారత్ కేవలం 16 దేశాల నుంచి ముడి చమురును దిగుమతి చేసుకునేదని, కానీ ప్రధాని మోదీ ముందుచూపుతో ప్రస్తుతం 47 దేశాల నుంచి కొనుగోలు చేస్తున్నారని వివరించారు. ఈ వ్యూహాత్మక ప్రణాళిక వల్లే దేశంలో ఇంధన భద్రత బలంగా ఉందని తెలిపారు. 2005లో నాటి యూపీఏ ప్రభుత్వం ఇరాన్‌కు వ్యతిరేకంగా ఓటు వేయడం వల్లే ఆ దేశం మనకు చమురు సరఫరా నిలిపివేసిందని ఆయన గుర్తుచేశారు.

# ఢిల్లీ లిక్కర్ స్కామ్... కవిత, కేజ్రీవాల్ కు ఢిల్లీ హైకోర్టు నోటీసులు

- సీబీఐ కేసులో నిందితులను విముక్తి చేసిన రౌస్ అవెన్యూ కోర్టు
- కోర్టు తీర్పును ఢిల్లీ హైకోర్టులో సవాల్ చేసిన సీబీఐ
- రివిజన్ పిటిషన్ పై వివరణ ఇవ్వాలంటూ నిందితులకు హైకోర్టు నోటీసులు

దేశ రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టించిన ఢిల్లీ లిక్కర్ స్కామ్ మళ్లీ కీలక మలుపు తిరిగింది. ఫిబ్రవరి 27న రౌస్ అవెన్యూ కోర్టు అరవింద్ కేజ్రీవాల్, మనీశ్ సిసోడియా, కల్వకుంట్ల కవిత సహా మొత్తం 23 మందిని ఈ కేసు నుండి విముక్తి చేస్తూ తీర్పును వెలువరించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కోర్టు తీర్పును ఢిల్లీ హైకోర్టులో సీబీఐ సవాల్ చేసింది. ఈ క్రమంలో సీబీఐ పిటిషన్ పై ఈరోజు హైకోర్టు విచారణ జరిపింది. ఈ విచారణలో భాగంగా ధర్మాసనం కేజ్రీవాల్, కవిత, సిసోడియాతో పాటు మిగిలిన నిందితులందరికీ నోటీసులు జారీ చేసింది. సీబీఐ దాఖలు చేసిన ఈ రివిజన్ పిటిషన్‌పై వివరణ ఇవ్వాలని ఆదేశించింది. విచారణ సందర్భంగా సీబీఐ తరపున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపిస్తూ... విచారణాధికారిపై కోర్టు చేసిన వ్యాఖ్యలు దర్యాప్తు సంస్థల మనోధైర్యాన్ని దెబ్బతీసేలా ఉన్నాయని పేర్కొన్నారు. దీనిపై స్పందించిన హైకోర్టు, దర్యాప్తు సంస్థ, విచారణాధికారిపై ట్రయల్ కోర్టు చేసిన ప్రతికూల వ్యాఖ్యలపై స్టే విధిస్తూ కీలక ఉత్తర్వులు జారీ చేసింది. అంతేకాకుండా, సీబీఐ కేసులో నిందితులు విడుదలయ్యారు కాబట్టి ఈడీ దాఖలు చేసిన మనీ లాండరింగ్ కేసు విచారణను కూడా నిలిపివేయాలని నిందితుల తరపు న్యాయవాదులు కోరగా.. హైకోర్టు భిన్నంగా స్పందించింది. సీబీఐ రివిజన్ పిటిషన్‌పై



నిర్ణయం తీసుకునే వరకు మనీ లాండరింగ్ కేసు విచారణను వాయిదా వేయాలని ట్రయల్ కోర్టుకు సూచించింది. తదుపరి విచారణను వచ్చే సోమవారానికి వాయిదా వేసింది.

# రేవంత్ రెడ్డిపై మోత్కుపల్లి నర్సింహులు సంచలన ఆరోపణలు

- రెండున్నరేళ్లుగా సీఎంను కలవడానికి ప్రయత్నిస్తున్నానన్న మోత్కుపల్లి నర్సింహులు
- ఆయన అపాయింట్‌మెంట్ దొరకడం లేదన్న కాంగ్రెస్ నాయకుడు

200 సార్లు ఫోన్ చేసిన లిఫ్ట్ చేయడం లేదని ఆవేదన

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, కాంగ్రెస్ నాయకుడు మోత్కుపల్లి నర్సింహులు సంచలన ఆరోపణలు చేశారు. మా జాతి సమస్యలు చెప్పుకుందామని రెండున్నరేళ్లుగా ముఖ్యమంత్రిని కలవడానికి ప్రయత్నిస్తున్నానని, కానీ ఆయన దొరకడం లేదని అన్నారు. 200 సార్లు ఫోన్ చేసినా తన ఫోన్ లిఫ్ట్ చేయడం లేదని, అపాయింట్‌మెంట్ ఇవ్వడం లేదని ఆరోపించారు. ఒక యూట్యూబ్ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ, ఎస్సీ వర్గీకరణ కోసం అమరులైన వారి కుటుంబాలకు ఆర్థిక సహాయం కోసం అడుగుదామని ప్రయత్నిస్తే కలవడానికి అవకాశం రావడం లేదని అన్నారు. ఐదు ఎకరాల భూమి ఇస్తే తాము మాదిగ భవనం నిర్మించుకుంటామని తెలిపారు. ఈ రెండున్నరేళ్ల కాలంలో తమ వర్గానికి అన్ని చోట్ల అన్యాయమే చేశారని ఆరోపించారు. నిన్న జరిగిన మాదిగల సన్మాన సభకు తనను పిలవలేదని ఆవేదన చెందారు. ముఖ్యమంత్రి తనను పిలవలేదు కాబట్టి నిర్వాహకులు కూడా పట్టించుకోలేదేమో అని వాపోయారు. తాను కూడా కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నానని, ఎంతకాలమైనా ముఖ్యమంత్రి పదవిలో ఉండు... నిన్ను మా భుజాన మోస్తాం అని రేవంత్ రెడ్డితో చెప్పానని, కానీ ఆయన మాత్రం తనకు అపాయింట్‌మెంట్ కూడా ఇవ్వడం లేదని వాపోయారు. మాదిగ కులాన్ని రేవంత్ రెడ్డి పట్టించుకోడం లేదని ఆరోపించారు. పార్లమెంట్ ఎన్నికల్లో, రాజ్యసభ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ ఎన్నికల్లో మాదిగలకు ప్రాధాన్యత ఇవ్వలేదని ఆరోపించారు. వందల కార్పొరేషన్లు ఏర్పాటు చేశారని, కానీ మాదిగలకు మాత్రం



ఒక్కటే ఇచ్చారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై తమకు ఎలాంటి కోపం లేదని, కానీ తమ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.

# రూ.66 లక్షల ఇన్సూరెన్స్ డబ్బుల కోసం భర్తను చంపిన భార్య

- ఖమ్మం ఆటో డ్రైవర్ రవి హత్య కేసును ఛేదించిన పోలీసులు
- భార్య ప్రశాంతే సూత్రధారి అని విచారణలో వెల్లడి
- రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించేందుకు విఫలయత్నం
- ప్రశాంతితో పాటు మరో నలుగురిని అరెస్ట్ చేసిన పోలీసులు

ఖమ్మంలో సంచలనం సృష్టించిన ఆటో డ్రైవర్ చాగంటి రవి (52) హత్య కేసు మిస్టరీని పోలీసులు ఛేదించారు. భర్త అనారోగ్యంతో చనిపోతాడని భావించిన భార్య అతడి పేరుపై రూ.66 లక్షలకు బీమా చేయించింది. ఆ తర్వాత ఆ డబ్బుల కోసం భర్తను దారుణంగా చంపించింది. ఈ కేసులో ఆమెతో పాటు మరో నలుగురిని పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. ఖమ్మం నగరానికి చెందిన రవి మద్యానికి బానిసై కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. దీంతో అతడి భార్య ప్రశాంతి.. భర్త ఎలాగూ చనిపోతాడనే ఆలోచనతో ఓ పథకం వేసింది. గత ఏడాది జులైలో తన బంధువు శ్రీనివాస్ సహాయంతో రవి పేరు మీద రూ.66 లక్షలకు ఇన్సూరెన్స్ పాలసీ చేయించింది. అయితే, నెలలు గడుస్తున్న కొద్దీ రవి ఆరోగ్యం మెరుగుపడటంతో ప్రశాంతిలో అసహనం పెరిగింది. బీమా డబ్బుల కోసం భర్తను అడ్డు తొలగించుకోవాలని నిర్ణయించుకుంది. ఈ క్రమంలో శ్రీనివాస్‌తో పాటు జోగి రాజ్‌కుమార్, జోగి వెంకటేష్, జోగి రాంబాబులతో ఒప్పందం కుదుర్చుకుంది. హత్య చేస్తే వచ్చే బీమా డబ్బులో సగం ఇస్తానని వారికి ఆశ చూపింది. పథకం ప్రకారం ఈ నెల 2వ తేదీన రవికి ఫుల్లుగా మద్యం తాగించి వీవీ పాలెం శివారు ప్రాంతానికి తీసుకెళ్లారు. అనంతరం కారుతో ఢీకొట్టి రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించేందుకు ప్రయత్నించారు. అయితే, ఈ ఘటనపై అనుమానంతో లోతుగా దర్యాప్తు చేసిన పోలీసులు, సాంకేతిక ఆధారాల సాయంతో అసలు నిజాన్ని బయటపెట్టారు. ఈ హత్య కేసులో ప్రధాన సూత్రధారి అయిన ప్రశాంతితో పాటు మిగిలిన నలుగురు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.



# నాగర్‌కర్నూల్‌లో కలకలం.. ఒకేరోజు 10 వేల కోళ్ల మృతి!

**జిల్లా పౌల్ట్రీ రైతులను వణికిస్తున్న అంతుచిక్కని వైరస్**

**పెద్దకొత్తపల్లి, నాగర్‌కర్నూల్ మండలాల్లో తీవ్రంగా నష్టపోయిన రైతులు**



నాగర్‌కర్నూల్ జిల్లాలోని పౌల్ట్రీ రైతులు అంతుచిక్కని వైరస్ దెబ్బకు బెంబేలెత్తిపోతున్నారు. జిల్లావ్యాప్తంగా ఒకే రోజులో సుమారు 10 వేల కోళ్లు మృత్యువాత పడటం తీవ్ర కలకలం రేపుతోంది. ఈ పరిణామంతో పెట్టుబడులు పెట్టిన చిన్న, సన్నకారు రైతులు తీవ్ర ఆందోళన చెందు తున్నారు. కొల్లాపూర్ నియోజకవర్గంలోని పెద్దకొత్తపల్లి మండలం చిన్నపు రావుపల్లిలో ఉన్న ఓ ఫారంలో ఏకంగా 5 వేల కోళ్లు చనిపోయాయి. అలాగే నాగర్‌కర్నూల్ మండలంలోని రాంరెడ్డిపల్లి తండాలో 1,500 కోళ్లు, జిల్లాలోని ఇతర ప్రాంతాల్లో మరో 4 వేల వరకు కోళ్లు ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ పరిణామంతో ఏం చేయాలో తెలియక రైతులు లబోదిబోమంటున్నారు. కోళ్ల మృతికి కారణమైన వైరస్‌ను గుర్తించేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా సోమవారం ఫోరెన్సిక్ నిపుణుల బృందం నాగర్‌కర్నూల్‌కు రానుంది. వారు మృతి చెందిన కోళ్ల నమూనాలను సేకరించి, వైరస్ రకాన్ని నిర్ధారించేందుకు పూర్తిస్థాయిలో పరిశోధనలు జరపనున్నారు. నిపుణుల నివేదిక వచ్చిన తర్వాతే కోళ్ల మరణాలకు గల కచ్చితమైన కారణం తెలియనుంది.

# మహిళా దినోత్సవం వేళ తల్లికి అల్లు అర్జున్ ఖరీదైన కానుక

**మాతృమూర్తి అల్లు నిర్మలకు బ్రాండ్ న్యూ లెక్సస్ కారు బహుమతి**



అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ తన మాతృమూర్తి అల్లు నిర్మలకు ఎంతో విలువైన కానుకను అందించారు. ఈ ప్రత్యేకమైన రోజున ఆమెకు బ్రాండ్ న్యూ లెక్సస్ కారును బహుమతిగా ఇచ్చి సర్ ప్రైజ్ చేశారు. అమ్మపై తనకున్న ప్రేమను, కృతజ్ఞతా భావాన్ని బన్నీ ఈ విధంగా చాటుకున్నారు. మన జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవడానికి నిరంతరం శ్రమించే తల్లులకు మహిళా దినోత్సవం రోజున ఏదైనా ప్రత్యేకంగా చేయాలని చాలామంది భావిస్తుంటారు. అందులో భాగంగానే అల్లు అర్జున్ తన తల్లి పట్ల ఉన్న అపారమైన గౌరవానికి ప్రతీకగా ఈ లెక్సస్ కారును బహూకరించారు. కొడుకు ఇచ్చిన ఈ ఊహించని బహుమతితో అల్లు నిర్మల ముఖంలో సంతోషం వెల్లివిరిసింది. మాతృమూర్తికి అల్లు అర్జున్ ఇచ్చిన ఈ ఖరీదైన బహుమతికి సంబంధించిన వార్త ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. బన్నీ కొన్ని రోజుల కిందటే తన అర్ధాంగి స్నేహారెడ్డికి విలాసవంతమైన మెర్సిడెస్ బెంజ్ కారును బహూకరించడం తెలిసిందే. సినిమా షూటింగ్‌లతో ఎంత బిజీగా ఉన్నప్పటికీ, కుటుంబానికి సమయం కేటాయించడంలో బన్నీ ఎప్పుడూ ముందుంటారు. ముఖ్యంగా ప్రత్యేకమైన రోజుల్లో కుటుంబ సభ్యులతో కలిసి వేడుకలు జరుపుకోవడానికి ఆయన ప్రాధాన్యత ఇస్తుంటారు. తాజాగా అమ్మపై ఐకాన్ స్టార్ చూపించిన ఈ ప్రేమను చూసి నెటిజన్లు, అభిమానులు ఆయనపై ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. ఉమెన్స్ డే రోజున తల్లికి ఇంతకంటే మంచి బహుమతి ఏముంటుందని కామెంట్లు పెడుతున్నారు.

# పేరుకుపోయిన చెత్తను తొలగించాలి




**కోహెడ, మార్చ్ 9, ( పీపుల్స్ డైరీ) :** కోహెడ మండలం గుండారెడ్డిపల్లి గ్రామం లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా గ్రామ పంచాయితీ సిబ్బంది తో గ్రామం లో పేరుకు పోయిన చెత్త ను తొలగించి శుభ్రం చేయించిన సర్పంచ్ పిల్లి బాబు, మన గ్రామంలోశుభ్రతను పాటించాలి. ఎలాంటి చెత్తాచెదారం లేకుండా గ్రామ ప్రజలందరూ చెత్తను సకాలంలో గ్రామపంచాయతీ సిబ్బందికిఅందించి సహకరి ంచగలరు. మండలంలోపారిశుద్ధ నిషేధిత గ్రామంగాముందు ఉంచాలని కోరారు. దీనికి గ్రామ ప్రజలందరూ సహకరించాలనితెలియజేయడం జరిగింది. వీరితో గ్రామ పంచాయితీ కార్యదర్శి రాజశేఖర్, సీఏ లు బుట్టి లింగం, మంగ రజిత, ఎన్ఆర్ఈజీఎస్ మేట్ గుడిపాక శంకర్, గొట్ల కుమార్ మరియు గ్రామ పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉత్సాహంగా 2కే రన్



**హుజురాబాద్ టౌన్ మార్చి 09 (పీపుల్స్ డైరీ) :** రాష్ట్ర ప్రభుత్వ తొంభై తొమ్మిది రోజుల ప్రజాపాలన వేడుకలను పురస్కరించుకుని హుజురాబాద్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన 2కే రన్ ఉత్సాహంగా సాగింది. మున్సిపల్ చైర్పర్సన్ రొంటాల సుహాసిని ఈ పరుగును స్వయంగా ముందుండి నడిపించారు. పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ప్రారంభమైన ఈ పరుగు సాయిరూపా గార్డెన్ వరకు కొనసాగింది. ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ ప్రజాపాలనలో భాగంగా ప్రజల ఆరోగ్యం, పట్టణ అభివృద్ధిపై అవగాహన కల్పించేందుకే ఈ 2కే రన్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కేవలం వేడుకలకే పరిమితం కాకుండా ప్రజల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ పట్టణంలోని పదిహేడవ వార్డ్ లో మున్సిపల్ చైర్పర్సన్ ప్రత్యేక చొరవ తీసుకున్నారు. రెస్క్యూ టీంను రంగంలోకి దింపి వీధి కుక్కలను పట్టించే కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. పట్టణ ప్రజల ఆరోగ్యం ఎంత ముఖ్యమో వారి భద్రత కూడా అంతే ముఖ్యం. వార్డుల్లో వీధి కుక్కల సమస్యను పరిష్కరించేందుకు రెస్క్యూ టీంలతో చర్యలు చేపడుతున్నాం అని మున్సిపల్ చైర్పర్సన్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ మాధవి, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముస్సబ్ అహ్మద్, మున్సిపల్ మేనేజర్ భూపాల రెడ్డి, కౌన్సిలర్లు, పట్టణ వాకర్స్, ప్రజలు పాల్గొన్నారు.

# ఈనెల 11 నుండి గాలికుంటు వ్యాధి నివారణకు ఉచిత టీకాలు....

**మండల పశువైద్యధికారి డా. మాలతి**



**భీమదేవరపల్లి మార్చి 9(పీపుల్స్ డైరీ ) :** ఈనెల 11వ తేదీ నుండి ఏప్రిల్ 10వ తేదీ వరకు హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం లోని అన్ని గ్రామాలలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణకు ఉచిత టీకాల పంపిణీ చేయనున్నట్లు భీమదేవరపల్లి మండల పశు వైద్యాధికారి డాక్టర్ మాలతి తెలిపారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆమె భీమదేవరపల్లి మండలలోని అన్ని గ్రామాలలోనీ గేదెలు, ఆవులు, లాగేలు, దూడలు, వంటి నాలుగు నెలలు నిండిన, ప్రతి పశువుకు టీకా వేయించాలని రైతులకు సూచించారు.. ఉచిత టీకాను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు..

# ఈ నెల 11న ముల్కనూర్ పిహెచ్ సీ లో ఉచిత మెగా వైద్య శిభిరం

**డాక్టర్ జ్యోత్స్న**



**భీమదేవరపల్లి మార్చి 10: (పీపుల్స్ డైరీ ) :**ప్రభుత్వ ఆదేశాల మేరకు "ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా, జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి ఆదేశానుసారం మార్చి 11, బుధవారం రోజున ముల్కనూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లోఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జ్యోత్స్న తెలిపారు. 11-03-2026 బుధవారం ఉదయం 10:00 గంటల నుండి నిర్వహించనున్నట్లు తెలిపారు.హనుమకొండలోని జిఎమ్ హెచ్,ఎమ్ జి ఎమ్ ఆసుపత్రుల నుండి అనుభవజ్ఞులైన నిపుణులు వైద్య సేవలు అందిస్తారని తెలిపారు.జనరల్ మెడిసిన్,కంటి వైద్యం,దంత వైద్యం,ఎముకల వ్యాధులు,స్త్రీల ఆరోగ్య సమస్యలు,పిల్లల వైద్యం వంటి వాటికీ వైద్య సేవలు అందిస్తారని తెలిపారు.ఈ సందర్భంగా డాక్టర్ జ్యోత్స్న మాట్లాడుతూ, ముల్కనూర్ పరిసర ప్రాంతాల ప్రజలు,ముఖ్యంగా దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడేవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.నిపుణులైన వైద్యుల సలహాలతో పాటు అవసరమైన వారికి ఉచితంగా పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని ఆమె పేర్కొన్నారు.

# రాహుల్ బంధు కింద రేవంత్ రెడ్డి రూ.1000 కోట్లు పంపిస్తున్నారు

**కేసీఆర్ హయాంలో డిసెంబర్ నెలలో రైతుబంధు పడేదన్న కేటీఆర్**

**ఇప్పుడు కోతల సమయం వచ్చినా రైతుబంధు పడలేదన్న కేటీఆర్**



'రాహుల్ బంధు' పథకం కింద ప్రతి సంవత్సరం రూ.1000 కోట్లు ఇచ్చి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన పదవిని కాపాడుకుంటున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. సిరిసిల్లలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, కేసీఆర్ హయాంలో డిసెంబర్ నెలలో రైతుబంధు పడేదని, కానీ ఇప్పుడు కోతల సమయం వచ్చినా కాంగ్రెస్ ప్రభుత్వం వేయలేదని విమర్శించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వ పాలనలో రైతుబంధును నిలిపివేసి 'రాహుల్ బంధు' పేరుతో కొత్త పథకం తెచ్చారని ఎద్దేవా చేశారు. తన పదవిని కాపాడుకోవడం కోసం రేవంత్ రాహుల్ బంధు పథకం కింద గాంధీ కుటుంబానికి వెయ్యి కోట్ల రూపాయలు ఇస్తున్నాడని ఆరోపించారు. అందుకే కేసీఆర్ ముందే చెప్పారని, ఆలోచించి జాగ్రత్తగా ఓటు వేయాలని సూచించారని తెలిపారు. రేవంత్ రెడ్డి మూడుసార్లు రైతుబంధును ఎగ్గొట్టారని విమర్శించారు."నేను రుణమాఫీ చేశానని అనుకుంటున్నా, రైతుబంధు వేశానని అనుకుంటున్నా" అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల అన్నారని, అసలు ఆయన ముఖ్యమంత్రేనా అని నిలదీశారు. మరి ముఖ్యమంత్రిగా మీరెందుకు ఉన్నారని ప్రశ్నించారు. రైతుబంధు వేస్తే, రుణమాఫీ ఇస్తే మీకు తెలియకుండా ఉండటమేమిటని అన్నారు. హైదరాబాద్‌లో దోమలు బాగా పెరిగిపోయాయని, కానీ నగరంలో చెత్తను మాత్రం తీయడం లేదని విమర్శించారు.

# ఎలక్ట్రిక్ స్కూటర్లు ఇస్తామన్న రేవంత్ వ్యాఖ్యలపై బండి సంజయ్ విమర్శలు

**పెన్షన్లు ఇవ్వడానికి నిధులు లేవని సాకులు చెబుతున్నారని మండిపాటు**

**మూసీ ప్రాజెక్టు కోసం వేల కోట్లు ఎక్కడి నుంచి వస్తున్నాయని ప్రశ్న**



కాలేజీ విద్యార్థినులకు ఎలక్ట్రిక్ స్కూటర్లు పంపిణీ చేస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన ప్రకటన రాష్ట్ర రాజకీయాల్లో కొత్త చర్చకు దారితీసింది. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రజా భవన్‌లో జరిగిన కార్యక్రమంలో సీఎం ఈ కీలక ప్రకటన చేయగా, దీనిపై కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ 'ఎక్స్' వేదికగా తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ప్రభుత్వ ప్రాధాన్యతలు ఎటు వెళుతున్నాయో అర్థం కావడం లేదని ఆయన మండిపడ్డారు.బండి సంజయ్ తన విమర్శల్లో ప్రధానంగా కాలేజీ విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ప్రస్తావించారు. ఓవైపు వేల కోట్ల ఫీజులు పెండింగ్‌లో ఉన్నాయని, దీని కారణంగా విద్యార్థులు ఇబ్బందులు పడుతుంటే... మరోవైపు, అవేమీ పట్టించుకోకుండా ఉచిత ఈవీ స్కూటర్లు ఇస్తామని వాగ్దానాలు చేయడం ప్రజలను వంచించడమేనని ధ్వజమెత్తారు. దళితులు, గిరిజనులకు పంపిణీ చేయడానికి భూములు లేవని చెబుతున్న ప్రభుత్వం, జర్నలిస్టులు, మూసీ బాధితులకు ఫ్యూచర్ సిటీలో స్థలాలు ఎలా ఇస్తుందని ఆయన ప్రశ్నించారు. పెన్షన్లు ఇవ్వడానికి నిధులు లేవని సాకులు చెబుతున్నారని... మరి, మూసీ ప్రాజెక్టు కోసం వేల కోట్లు ఎక్కడి నుంచి వస్తున్నాయని నిలదీశారు.రాష్ట్రంలో పాలన గాడి తప్పిందని బండి సంజయ్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రజలకు దోమల బెడద పెరిగిందని... ప్రజలు తమ పని తాము చేసుకుంటున్నా, కాంగ్రెస్ నేతలు దోమల్లా వచ్చి ఇబ్బంది పెడుతున్నారని ఘాటు వ్యాఖ్యలు చేశారు.

# తాగునీటి సమస్య రాకుండా కలిసికట్టుగా కృషి చేద్దాం

- ప్రభుత్వం గొప్ప అవకాశం కల్పించింది..
- గ్రామాల స్వరూపాన్ని మారుద్దాం..
- ఇందిరమ్మ ఇళ్లు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి..
- ప్రత్యేక లక్ష్యంతో ముందుకు సాగాలి..
- ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి..
- ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలి..
- ప్రతి ఒక్కరి హెల్త్ ప్రొఫైల్ తయారు చేయండి..
- రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్






**సైదాపూర్ మార్చి 9 ( పీపుల్స్ డైరీ) :** ప్రగతి ప్రణాళికను సమిష్టి కృషితో సక్సెస్ చేస్తాం గామాల్లో సమస్యల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక అమలులో సైదాపూర్ మండలలానీ నంబర్ వన్‌గా నిలపాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. గ్రామాల్లో తాగునీటి సమస్య ఎక్కడా తలెత్తకుండా అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసికట్టుగా కృషి చేయాలని సూచించారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సోమవారం కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలంలో జరిగిన సన్నాహక సమావేశాలకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఇందులో జిల్లా మండల స్థాయి అధికారులు ఆయా మండలాల సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాల్లో మాట్లాడిన మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం గొప్ప కార్యక్రమం అని దీంతో గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకోవచ్చని పేర్కొన్నారు. గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు. గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పంచాయతీ కార్యదర్శులు సర్పంచులు మండల జిల్లా స్థాయి అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని మంత్రి స్పష్టం చేశారు. వేవంతంగా పనులు పూర్తి చేసి గృహప్రవేశాలకు సిద్ధం చేయాలని సూచించారు. అభివృద్ధి కార్యక్రమాలతో పాటు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు ఇసుక ఎలాంటి ఇబ్బందులు లేకుండా సరఫరా చేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసి విద్యార్థులకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పిస్తామని చెప్పారు. గ్రామాల్లో పిల్లలను ప్రైవేటు పాఠశాలలకు పంపాల్సిన అవసరం లేకుండా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తామని తెలిపారు. విద్యార్థులను ప్రైవేటు పాఠశాలలకు పంపని గ్రామాల్లో ఎంత పెద్ద పనైనా చేసి పెడతానని హామీ ఇచ్చారు.ప్రజల ఆరోగ్య పరిరక్షణకు కూడా అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని, ప్రతి వ్యక్తికి సంబంధించిన హెల్త్ ప్రొఫైల్ తయారు చేసి ఆరోగ్య పరిస్థితులను పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. ప్రజల ఆరోగ్యాలు బాగుంటేనే గ్రామాలు బాగుంటాయని పేర్కొన్నారు. గ్రామాల్లో విద్య వైద్యము ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం తోపాటు తాగునీటి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు గ్రామాల్లో తాగునీటి సమస్య రాకుండా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలనీ ఆదేశించారు. ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండా ప్రజలకు మెరుగైన సేవలందించాలన్నారు సైదాపూర్ లో జరిగిన సమావేశంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకాడే మాట్లాడుతూ అధికారుల సమిష్టిగా కృషి చేసి కరీంనగర్ జిల్లాలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని సక్సెస్ చేస్తామని పేర్కొన్నారు. గ్రామాల వారీగా పంచాయతీ కార్యదర్శులు మండల అధికారులు తాగునీటి సమస్య రాకుండా మిషన్ మోడ్ పనిచేయాలని సూచించారు. గ్రామాల అభివృద్ధికి ప్రణాళిక రూపొందించాలని నిధులు నిధుల వినియోగంపై పకడ్బందీ ప్రణాళిక అవగాహనతో ముందుకు వెళ్లాలన్నారు. ప్రజల్ని కార్యక్రమంలో పెద్ద ఎత్తున భాగస్వామ్యం చేయాలని పేర్కొన్నారు. 99 రోజులపాటు ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించి గ్రామాలను సమూలంగా అభివృద్ధి చేయాలని పేర్కొన్నారు. ప్రజలు ప్రజా ప్రతినిధులు అధికారుల సహకారంతో పల్లెలను ప్రగతి పథంలో పయనించేలా చూస్తామన్నారు. ఆయా మండలాలకు సంబంధించి అధికారులు వివరాలు తెలిపారు. ఈ కార్యక్రమంలోస్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే సైదాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంత సుధాకర్ హుజురాబాద్ ఆర్డీవో రమేష్ బాబు డిపిఓ జగదీశ్వర్ డి ఆర్ డి ఓ శ్రీధర్ జిల్లా వైద్యాధికారి వెంకట రమణ సంక్షేమ అధికారి సరస్వతి ఏసిపి మాధవి హౌ సింగ్ పిడి శ్రీనివాస్ స్పెషల్ ఆఫీసర్లు, వివిధ శాఖల జిల్లా మండల స్థాయి అధికారులు సర్పంచులు కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు గ్రామ సమస్యను మంత్రి దృష్టికి తీసుకెళ్లిన సర్పంచులు సర్వాయిపేట సర్పంచ్ పోలు స్వరూప మాట్లాడుతూ మిషన్ భగీరథ నీరు గ్రామంలో సరఫరా కావడం లేదని దానితోపాటు తక్షణమే హుజురాబాద్ నుండి సర్వాయిపేట మీదుగా హుస్నాబాద్ కు ఆర్టీసీ బస్సు నడిచే విధంగా చర్యలు చేపట్టాలని దాంతో పాటు మా గ్రామ అంతర్గత రోడ్ల బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు ఎల్లంపల్లి సర్పంచ్ మెడవేని గోపాల్ మాట్లాడుతూ మండలంలోని గొడి శాల గుజ్జులపల్లి ఎల్లంపల్లి రాములపల్లి తదితర గ్రామాలకు మిడ్ మానేరు ఎడమఎడమ కాలువ నుండి సాగునీరు అందించే విధంగా చర్యలు చేపట్టాలని మంత్రిని కోరారు

**దుద్దెనపల్లి సర్పంచ్ విజయలక్ష్మి**

మాట్లాడుతూ త్రాగునీటి సమస్య రాకుండా గ్రామాలకు నిధులు అందించాలని దాంతోపాటు ప్రభుత్వ కార్యాలయం ముందు అసాంఘిక కార్యక్రమాలు చేయకుండా యువత పక్కదారి పట్టకుండా పోలీసులు పగడ్బందీ చర్యలు చేపట్టాలని అధికారులను కోరారు ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్ గౌడ్ ఎంపీడీవో యాదగిరి నాయక్ హుజురాబాద్ సీఐ వెంకట్ గౌడ్ మండల విద్యాధికారి రవీంద్ర చారి ఏవో వైదేవి ట్రాన్స్కో ఎఇ శ్రీనివాస్ ఎస్సై స్వాతి ఎంపీఓ నిజాముద్దీన్ ఏ పి ఓ రాణి ఏపిఎం తిరుపతి సిబ్బంది యూత్ కాంగ్రెస్ సీనియర్.నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా-మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి

- ఘనంగా మల్లికార్జున స్వామి జాతర
- సల్లంగా సూడో మల్లన్న స్వామి అంటూ భక్తుల ప్రత్యేక పూజలు..



**చిగురుమామిడి,మార్చు 09(పీపుల్స్ డైరీ) :** మండలంలోని కొండాపూర్ గ్రామంలో సోమవారం మల్లికార్జున స్వామి జాతరను ఆలయ కమిటీ చైర్మన్ చీకుట్ల రాజు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిర్వహించారు.మొక్కిన మొక్కులు వెంటనే తీర్చే స్వామివారిగా పేరుగాంచిన కొండాపూర్ మల్లికార్జున స్వామి ఆలయంలో చుట్టుపక్కల గ్రామాల నుండి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి సల్లంగా సూడో మల్లన్న స్వామి అంటూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. మల్లన్న స్వామి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని వర్షాలు సమృద్ధి కురిసి పంటలు బాగా పండాలని కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు.మహిళలు ఆలయం వద్ద స్వామివారికి నైవేద్యం వండి కోరికలు నెరవేర్చాలంటూ మొక్కులు చెల్లించారు.హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి,సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షుడు మార్క రాజ్ కుమార్ గౌడ్,ఉపసర్పంచ్ బింగి రాజేంద్రప్రసాద్, జొన్నగడ్డల మహేందర్, సబ్బాని రమేష్, రమేష్ లు సుందరగిరి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎనగందల లక్ష్మణ్, యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు గట్టు ప్రశాంత్ లు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలో నుండి ఆలయం వద్దకు సిసి రోడ్డు,ఆలయ ఆవరణలో సిసి నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని వారు చైర్మన్ తిరుపతి రెడ్డిని కోరారు. ప్రతి సంవత్సరం మల్లికార్జున స్వామి జాతరకు సహకరిస్తున్న భక్తులకు యాదవులు వారు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ చీకుట్ల రాజు యాదవ్,యాదవ సంఘం అధ్యక్షుడు చీకుట్ల కొమురయ్య, ఉపాధ్యక్షులు పోతరవేణి సంపత్, పోతరవేణి కొమురవెల్లి, పోతరవేని ఒదయ్య, కొమురయ్య, ముత్యాల శ్రీనివాస్,మంతుర్తి రవి,ఐలయ్య, పోతరవేని రవి,చీకుట్ల లస్మయ్య, పడిపెల్లి సంతోష్,పులవేణి గణేష్, బైరి మల్లేశం,తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గచ్చిబౌలి స్టేడియంను అంతర్జాతీయ ప్రమాణాలతో పునర్నిర్మించాలి

- మెగా ఈవెంట్లలో పతకాలు సాధించడమే లక్ష్యమన్న సీఎం
- యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్శిటీని సిద్ధం చేయాలని ఆదేశం
- ఒలింపిక్స్, కామన్వెల్త్ క్రీడలకు ఆతిథ్యం ఇచ్చేలా ఉండాలన్న రేవంత్



తెలంగాణను అంతర్జాతీయ క్రీడా కేంద్రంగా తీర్చిదిద్దే లక్ష్యం దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక అడుగులు వేశారు. ఒలింపిక్స్ వంటి మెగా ఈవెంట్లలో రాష్ట్ర క్రీడాకారులు పతకాలు సాధించడమే ధ్యేయంగా 'యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ'ని సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో క్రీడాశాఖపై నిర్వహించిన ఉన్నత స్థాయి సమీక్షలో సీఎం భవిష్యత్తు ప్రణాళికలను ఖరారు చేశారు. ప్రధానంగా గచ్చిబౌలి స్టేడియంను అంతర్జాతీయ ప్రమాణాలతో పునర్నిర్మించాలని సీఎం సూచించారు. అక్కడ ఇండోర్, అవుట్‌డోర్ స్టేడియాలతో పాటు యూనివర్సిటీ కాంప్లెక్స్, అత్యాధునిక హాస్టల్ భవనాలు, వివిధ క్రీడల శిక్షణా కేంద్రాలను అభివృద్ధి చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. దీనికి సంబంధించి పలు ఆర్కిటెక్చర్ నమూనాలను పరిశీలించిన ఆయన, భవిష్యత్తులో ఒలింపిక్స్, కామన్వెల్త్ క్రీడలకు తెలంగాణ ఆతిథ్యం ఇచ్చేలా మౌలిక సదుపాయాలు ఉండాలని స్పష్టం చేశారు. కేవలం గచ్చిబౌలి మాత్రమే కాకుండా, హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియం, కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియం, సరూర్ నగర్ ఇండోర్ స్టేడియాలను కూడా ఆధునికీకరించాలని నిర్ణయించారు. ఈ సమీక్షా సమావేశంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వాకిటి శ్రీహరి సహా పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. తెలంగాణ క్రీడాకారుల ప్రతిభను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లడమే ఈ స్పోర్ట్స్ యూనివర్సిటీ ప్రధాన ఉద్దేశమని ప్రభుత్వం వెల్లడించింది.



# బీజేపీతోనే నగరాభివృద్ధి

## జిడబ్ల్యూఎంసి కార్యాలయం వద్ద ప్రధాని మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం

### వరంగల్ అభివృద్ధిపై కేంద్రం ప్రత్యేక నజర్

**మట్టెవాడ, మార్చి 09 (పీపుల్స్ డైరీ) :** గ్రేటర్ వరంగల్ అభివృద్ధికి ప్రధాని నరేంద్ర మోదీ భారీగా నిధులు కేటాయిస్తున్నారని బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ అన్నారు. కేంద్ర పథకం అర్బన్ ఛాలెంజ్ ఫండ్ ద్వారా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పథకానికి నిధుల సమీకరణలో భాగంగా విదేశీ సహాయం, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో కలిసి కేంద్రం నిధుల్ని సమీకరించడంతో గంట రవికుమార్ హర్షం వ్యక్తం చేశారు. ఈమేరకు సోమవారం గ్రేటర్ మున్సిపల్ కార్యాలయం వద్ద ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా గంట రవికుమార్ మాట్లాడుతూ గ్రేటర్ వరంగల్ అభివృద్ధిపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని అన్నారు. ఇప్పటికే ఎయిర్పోర్టు మంజూరు చేసిన కేంద్రం తాజాగా అండర్ డ్రైనేజీకి నిధులు మంజూరు చేసిందని, స్మార్ట్ సిటీలో భాగంగా అనేక నిధులు ఇచ్చి నగరం రూపురేఖలు మార్చిందని అన్నారు. కాంగ్రెస్ రెండేళ్ల పాలనలో హామీలు తప్ప అభివృద్ధి చేసిందేమీ లేదని విమర్శించారు. కేంద్రం నిధులు ఇస్తున్న రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి చేయడంలో నిర్లక్ష్యం వహిస్తుందని ఆరోపించారు. బండ్ పనుల్లో ఆలస్యం చేస్తున్నారని విమర్శించారు. గ్రేటర్ వరంగల్ ఇప్పటి వరకు అభివృద్ధి చెందిందంటే అది కేవలం కేంద్ర ప్రభుత్వం నిధులతోనే అని గంట స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు, కుసుమ సతీష్, రత్నం సతీష్ సా, వన్నాల వెంకటరమణ, బాకం హరిశంకర్, బన్న ప్రభాకర్, కార్పొరేటర్ గందె కల్పనా నవీన్, కందిమల్ల మహేష్, బైరి నాగరాజు, జిల్లా పదాధికారులు, వివిధ మోర్చా జిల్లా అధ్యక్షులు, మండల అధ్యక్షులు, బిజెపి నాయకులు, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు

# దైవభక్తితో పాటు దేశభక్తిని చాటుకున్న భక్తులు..



**మట్టెవాడ, మార్చి 9 (పీపుల్స్ డైరీ) :** వరంగల్ స్టేషన్ రోడ్డులోని ఆకారపు కాశీ విశ్వేశ్వరస్వామి దేవాలయం భక్తులు సోమవారం దైవభక్తితో పాటు దేశభక్తినిని ప్రదర్శించి తమ ప్రత్యేకతను చాటుకున్నారు. శివ ప్రీతికరమైన సోమవారం వేళ భారతదేశాన్ని విశ్వవిజేతగా నిలిపిన విశ్వనాథుడైన ఆ బోలాశంకరుడికి కృతజ్ఞత లు తెలుపుకుంటూ స్వామివారి సన్నిధిలో అర్చక స్వాములు రుద్రహోమాన్ని నిర్వహించారు. పార్వతీ పతయే హర హర మహాదేవ! అంటూ భారత్ మాతాకీ జై! అంటూ నినాదాలు చేశారు. దేశ క్షేమానికి, లోక క్షేమానికి ఈ హోమాన్ని నిర్వహిం చామని ఆలయ ప్రధాన అర్చకులు లంకా శివకుమార్ శర్మ తెలిపారు. ఈకార్యక్రమంలో తరుణ్ శర్మ, ఫణి శర్మ తదితరులు పాల్గొన్నారు. ఆలయ ఫౌండర్ ట్రస్టీ ఆకారపు హరీష్ స్వాతి దంపతులు, భక్తులు సాగర్, విజయ, కిరణ్మయి, ఉమారాణి, శివరాజ్, నాగరాజు, దీప్తి తదితరులు పాల్గొన్నారు. రుద్ర హోమం తర్వాత భక్తులకి తీర్థప్రసాదాలు, అన్నప్రసాద వితరణ జరిపారు. ఆలయ ఈవో పి.కిషన్ రావు, సిబ్బంది వీరన్న, సాగర్ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# ప్రజావాణిలో 53 ఫిర్యాదుల స్వీకరణ....

**మట్టెవాడ, మార్చి 09 (పీపుల్స్ డైరీ):** జీడబ్ల్యూఎంసి ప్రధాన కార్యాలయంలో సోమవారం ప్రజావాణి (గ్రీవెన్స్) కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ చంద్రశేఖర్, వివిధ విభాగాలకు చెందిన ఉన్నతాధికారులు నగర ప్రజల నుండి వినతులు స్వీకరించి పరిష్కార నిమిత్తం ఆయా విభాగాలకు చెందిన అధికారులకు అందచేశారు. ఈ సందర్భంగా స్వీకరించిన ఫిర్యాదుల వివరాలు విభాగాల వారిగా ఇలా ఉన్నాయి. టౌన్ ప్లానింగ్ 21, ఇంజనీరింగ్ 16, రెవిన్యూ 04, హెల్త్ అండ్ శానిటేషన్ 07, నీటి సరఫరా 04, హార్టికల్చర్ 01 కలిపి మొత్తం 53 ఫిర్యాదులు అందాయి. ఈ కార్యక్రమంలో ఇంచార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, ఏసిపిలు, డిఈలు, శానిటరీ ఇన్స్పెక్టర్ లు తదితరులు పాల్గొన్నారు.



## తడి, పొడి చెత్త నిర్వహణపై విద్యార్థులకు అవగాహన




**గణపురం, మార్చి 09 (పీపుల్స్ డైరీ) :** జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో, తెలంగాణ గ్రీన్ కార్ప్స్ -- గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ సహకారంతో ఎడ్యుకేషనల్ టూర్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా భూపాలపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు మండలంలోని చెల్పూర్ గ్రామపంచాయతీ పరిధిలో సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్పై ఫీల్డ్ టూర్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారి బాలకృష్ణ, స్థానిక సర్పంచ్ కావటి రజిత రవీందర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులకు తడి చెత్త, పొడి చెత్త వేరు చేయడం, చెత్త నిర్వహణ పద్ధతులపై అవగాహన కల్పించారు. విద్యార్థుల విద్యలో భాగంగా నిర్వహిస్తున్న ఈ ఎడ్యుకేషనల్ టూర్లు పర్యావరణ పరిరక్షణలో వారి వంతు బాధ్యతను గుర్తించేందుకు దోహదపడతాయని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛ భారత్ మిషన్ అధికారి వెంకటేష్, డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్, తెలంగాణ గ్రీన్ కార్ప్స్ అధికారి సూర్య కిరణ్ పంచాయతీ కార్యదర్శి ముక్కెర హేమంత్, తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య సంరక్షణకే 5 కే రన్

## పోచమ్మ మైదాన్ నుండి వేయిస్తంభాల దేవాలయం వరకు కొనసాగిన రన్

**మట్టెవాడ, మార్చి 09 (పీపుల్స్ డైరీ) :** ఆరోగ్య సంరక్షణపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు 5కే రన్ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నగర మేయర్ గుండు సుధారాణి తెలిపారు. "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక" కార్యక్రమం అమలులో భాగంగా సోమవారం జీడబ్ల్యూఎంసీ ఆధ్వర్యంలో పోచమ్మ మైదాన్ నుంచి హనుమకొండ వెయ్యిస్థంభాల దేవాలయం వరకు నిర్వహించిన 5కే రన్ను వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ లతో కలిసి మేయర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రణాళికలో భాగంగా ప్రతిరోజు ప్రజల భాగస్వామ్యంతో వివిధ కార్యక్రమాలు నిర్వహించాలని ముఖ్యమంత్రి ఆదేశించినట్లు తెలిపారు. ప్రజల సహకారం, భాగస్వామ్యం ఉన్నప్పుడే ఏ అభివృద్ధి




కార్యక్రమం అయినా విజయవంతం అవుతుందని అన్నారు. ఆరోగ్య పరిరక్షణతో పాటు ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఈ హెల్త్ రన్ నిర్వహించామని చెప్పారు. గ్రేటర్ వరంగల్ ప్రజలకు తాగునీటి సరఫరా, పారిశుధ్యం వంటి సేవలను జీడబ్ల్యూఎంసీ ద్వారా అందిస్తున్నామని మేయర్ తెలిపారు. వరంగల్ జిల్లా కలెక్టర్ సత్యశారద మాట్లాడుతూ ఆరోగ్య పరిరక్షణకు ఇలాంటి 5కే రన్ కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని, ప్రజల్లో ఆరోగ్యంపై చైతన్యం పెంచేందుకు ఇవి దోహదపడతాయన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన కల్పించడం, ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. ఆరోగ్యానికి మించిన ఆస్తి ఏదీ లేదని, ఆరోగ్యంగా ఉంటేనే జీవితంలో విజయాలు సాధించగలమని అన్నారు. ఈ రన్ పోచమ్మ మైదాన్ వద్ద ప్రారంభమై ఎంజీఎం కూడలి, ములుగు రోడ్ మీదుగా వెయ్యి స్థంభాల దేవాలయం వద్ద ముగిసింది. ఈ ర్యాలీ ద్వారా ఆరోగ్యకర జీవన విధానంపై ప్రజల్లో అవగాహన కల్పించారు. అనంతరం అధికారులు, యువత, ప్రజలు స్వచ్ఛత ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు సురేష్ జోషి, బస్వరాజు కుమారస్వామి, జన్ను శిభారాణి, అదనపు కమిషనర్ చంద్రశేఖర్, సీహెచ్ఎంఓ డాక్టర్ రాజా రెడ్డి, సీహెచ్ఓ రమేష్, హనుమకొండ డీవైఎస్ఓ అశోక్, సిటీప్లానర్ రవీందర్ రాడేకర్, ఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## తండ్రిని కోల్పోవడం పూడ్చలేని లోటు

### పలువురు ప్రముఖుల ఆవేదన



**కేసముద్రం, మార్చి 9 (పీపుల్స్ డైరీ) :** మున్సిపాలిటీ పరిధిలోని లక్ష్మి సాయి గార్డెన్స్లో సోమవారం నిర్వహించిన పోలేపాక శంకర్ (పి.హెచ్.సి రాష్ట్ర కార్యదర్శి) పోలేపాక నాగరాజు (బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు)ల పితృదేవుడి 10వ రోజు కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో, ఆత్మీయుల సమక్షంలో జరిగింది. ఈ కార్యక్రమానికి సమ్మి గౌడ్ ఫౌండేషన్ అధినేత చిలువేరు సమ్మయ్య గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై, దివంగత ఆత్మకు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ.. "తండ్రి కోల్పోవడం అనేది ఏ బిడ్డకైనా తీరని వేదన. సమాజం పట్ల బాధ్యత కలిగిన బిడ్డలను తీర్చిదిద్దిన ఆయన జీవితం ఎంతో ధన్యం. తన క్రమశిక్షణతో, విలువలతో కుటుంబాన్ని ఉన్నత స్థితికి చేర్చిన ఆయన స్మృతి చిరకాలం నిలిచిపోతుంది అని కొనియాడారు. అనంతరం శోకతప్త హృదయంతో ఉన్న పోలేపాక కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి మనోధైర్యాన్ని ప్రసాదించారు..ఈ నివాళి కార్యక్ర మంలో సర్పంచ్ రాంచందర్, మాజీ ఎంపీటీసీ బాలు నాయక్, మాజీ సర్పంచ్ ఐతే సారయ్య, మాజీ ఎంపీటీసీ వెంకటేష్, కొలిపాక వెంకన్న, ఎల్ఐసీ ఆనంద్, ముఖేష్, రవి నాయక్,ఇస్లావత్ చందు తదితరులు హాజరై మృతుని చిత్రపటానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# మహిళలే కుటుంబం, సమాజానికి బలమైన ఆధారం

**మట్టెవాడ, మార్చి 09 (పీపుల్స్ డైరీ):** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని వరంగల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో మహిళలకు ఆటల పోటీలు నిర్వహించి ప్రజాప్రతినిధులను ఘనంగా సన్మానించారు. వరంగల్ నగరంలోని సుశీల్ గార్డెన్స్ లో జరిగిన ఈ కార్యక్రమాన్ని జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు దుబ్బ శ్రీనివాస్, మహిళా విభాగం అధ్యక్షురాలు చొల్లేటి కళావతి ఆధ్వర్యంలో గార్లపాటి శ్రీలత, తాటిపల్లి రాజమణి, తాటిపల్లి సుప్రియ, గోరంట్ల సంపూర్ణ, గట్టు ధనలక్ష్మి, గంధం మంజుల తదితరులు సమన్వయం చేశారు. ఈ సందర్భంగా ఇటీవల సర్పంచ్లు, మున్సిపల్ కౌన్సిలర్లు, వైస్చైర్మన్లుగా ఎన్నికైన జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆర్యవైశ్య ప్రజాప్రతినిధులను సన్మానించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నర్సంపేట మున్సిపల్ వైస్చైర్మన్ గంధం నరేందర్, రాష్ట్ర ఆర్యవైశ్య సంఘం నాయకులు వంగేటి అశోక్, జిల్లా అధ్యక్షుడు దుబ్బ శ్రీనివాస్, జిల్లా కోశాధికారి గందె శ్రీనివాస్, కార్పొరేటర్ గందె కల్పన నవీన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు లేనిదే కుటుంబం, సమాజం ముందుకు సాగదని అన్నారు. చరిత్రలో ఎన్నో సందర్భాల్లో మహిళలు కుటుంబాన్ని నిలబెట్టిన ఉదాహరణలు ఉన్నాయని

### ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు





తెలిపారు. ఆర్యవైశ్య మహిళలు వ్యాపార రంగంతో పాటు రాజకీయ రంగంలో కూడా ముందుకు రావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆటల పోటీల్లో విజేతలకు వరంగల్ నగరానికి చెందిన వ్యాపార సంస్థలు అందించిన బహుమతులు ప్రదానం చేశాయి. జిల్లా కార్యదర్శి దేసు లక్ష్మణ్, జిల్లా ఆర్యవైశ్య నాయకులు దివ్వెల పూర్ణచందర్, గార్లపాటి నాగేంద్రబాబు, గందె నవీన్, చిదురాల జ్ఞానేశ్వర్, పుల్లూరు రఘు, శ్రీరాం శ్రీనివాస్, సోమ అశోక్ తదితరులు పాల్గొన్నారు. అలాగే గన్ను శ్వేత తన ఇంట్లో ఆర్గానిక్ విధానంలో తయారుచేసిన "లక్ష్మి వరల్డ్ హోమ్ మేడ్" ఉత్పత్తులను మహిళలకు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో కొడకండ్ల విజయ, కాత్యాయని, కవిత, వనజ, ఐశ్వర్య, శ్రీజ, రజిత, అనసూయ, అనూష తదితర మహిళలు పాల్గొన్నారు.

## పీహెచ్సీలో 'హెల్త్ మిషన్-99' ప్రత్యేక వైద్య శిబిరం



**గణపురం, మార్చి 09 (పీపుల్స్ డైరీ) :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన '99 రోజుల ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక'లో భాగంగా సోమవారం మండలంలోని చెల్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 'హెల్త్ మిషన్-99' ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహించారు. వైద్యాధికారి డాక్టర్ స్వాతి పర్యవేక్షణలో జరిగిన ఈ శిబిరానికి పరిసర గ్రామాల నుండి రోగులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా డాక్టర్ స్వాతి మాట్లాడుతూ, స్పెషలిస్ట్ వైద్య సేవలను గ్రామీణ ప్రాంత ప్రజలకు సైతం చేరువ చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ శిబిరంలో భాగంగా జనరల్ మెడిసిన్, స్త్రీరోగ, శిశు, దంత, కంటి, ఎముకల వ్యాధి నిపుణులు రోగులకు ప్రత్యేక సేవలను అందించారు. మొత్తం 152 మందికి వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి, వారికి అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ముఖ్యంగా గర్భిణులు, బాలింతలు, వృద్ధుల ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యతనిస్తూ, వారు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు రాజ్యలక్ష్మి, రాజు కుమార్, మౌనిక, ప్రవల్లిక, తిరుపతితో పాటు పీహెచ్సీ సిబ్బంది పాల్గొన్నారు.

## అర్వణపల్లిలో టీ20 సంబరాలు

### బాంబుల మోతతో హోరెత్తిన గ్రామం

**కేసముద్రం, మార్చి 9 (పీపుల్స్ డైరీ) :** మండలంలోని అర్వణ పల్లి గ్రామంలో ఆదివారం రోజున ఐసీసీ మెన్స్ ౨20 వరల్డ్ కప్ ఫైనల్లో భారత్, న్యూజిలాండ్ జట్లు పోటీపడ్డాయి. పోటీల్లో భారత్ ఘనవిజయం సాధించిన సందర్భంగా అర్వణ పల్లి గ్రామంలో యువత పెద్ద ఎత్తున విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. భారత్ గెలవగానే గ్రామంలోని యువకులు రోడ్లపైకి వచ్చి ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుంటూ ఆనందాన్ని పంచుకున్నారు. ముఖ్యంగా బాంబుల మోతతో గ్రామం దద్దరిల్లిపోయింది. టపాసులు కాలుస్తూ, 'భారత్ మాతా కీ జై' అంటూ యువత చేసిన నినాదాలు మిన్నంటాయి. దేశభక్తి ఉప్పొంగేలా యువకులు చేసిన హంగామాతో అర్వణ పల్లి గ్రామంలో పండుగ వాతావరణం



నెలకొంది. కార్యక్రమంలో గంధసిరి. రాజు కంచ అశోక్ వార్డ్ నెంబర్ గంధసిరి సంతోష్ గంగాపురపు నరేష్, బిర్రు .శ్రీకాంత్, బబ్బూరు హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# అధికారుల్లో కొరవడిన సమయపాలన

## ఉదయం 11 దాటినా ఆఫీసుకు రాని వైనం - ఎంపీడీవో కార్యాలయ సిబ్బందిపై ప్రజల ఆగ్రహం





**నర్సింహులపేట, మార్చి 9 (పీపుల్స్ డైరీ) :** మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో అధికారులు సమయపాలన పాటించకపోవడంపై ప్రజలు, ప్రజాప్రతినిధులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సోమవారం ఉదయం 11.30 గంటలు దాటినా కార్యాలయానికి ఒక్క అధికారి కూడా రాకపోవడంతో గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. వివిధ పనుల కోసం మండలంలోని గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు గంటల తరబడి ఎంపీడీవో కార్యాలయం వద్ద వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. కార్యాలయంలో కేవలం తాత్కాలిక పద్ధతిలో పనిచేస్తున్న కొంతమంది ఉద్యోగులు మాత్రమే హాజరై ఉండగా, కీలక బాధ్యతలు నిర్వహించే అధికారులు గైర్హాజరయ్యారని ప్రజలు తెలిపారు. ఎంపీడీవో కార్యాలయంలో ముఖ్యమైన బాధ్యతలు నిర్వహించే ఎంపీడీవో, సూపరింటెండెంట్, సీనియర్ అసిస్టెంట్, కంప్యూటర్ ఆపరేటర్ సైతం సమయానికి కార్యాలయానికి హాజరు కాకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని ప్రజలు విమర్శిస్తున్నారు. ఇటీవలి రోజులుగా అధికారుల సమయపాలన తీరు ఇదే విధంగా కొనసాగుతోందని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై పలు సార్లు అధికారులను వివరణ కోరగా సరైన సమాధానం ఇవ్వడం లేదని అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అధికారులు సమయపాలన పాటిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని ప్రజలు, ప్రజాప్రతినిధులు కోరుతున్నారు.



## ధర్మారావుపేటలో కోటి గోటి తలంబ్రాల శోభాయాత్ర

### తలంబ్రాల శోభాయాత్రకు అధికారులకు ఆహ్వానం

**గణపురం, మార్చి 09 (పీపుల్స్ డైరీ) :** మండలంలోని ధర్మారావుపేట గ్రామంలో ప్రతి సంవత్సరం నిర్వహించే శ్రీ భద్రాచల సీతారాముల కళ్యాణం సందర్భంగా జరిగే కోటి గోటి తలంబ్రాలు కార్యక్రమం ఈ ఏడాది కూడా ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఈనెల 12న (గురువారం) నిర్వహించనున్న కోటి గోటి తలంబ్రాల శోభాయాత్రకు మండల అధికారులను శ్రీరామదాసు సేవా సమితి ఉమ్మడి జిల్లా బాధ్యులు ఆకుల సుభాష్ ముదిరాజ్ సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ మేరకు మండల తహశీల్దార్ సత్యనారాయణ స్వామి, ఎంపీడీవో భాస్కర్, సీఐ కరుణాకర్ రావు, ఎస్ఐ రేఖ అశోక్ లను కలిసి కార్యక్రమానికి ఆహ్వానిచ్చినట్లు తెలిపారు. గ్రామంలో ప్రతి సంవత్సరం సామూహికంగా నిర్వహించే ఈ తలంబ్రాల కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొంటారని, కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి సమితి సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మారావుపేట సేవ సమితి అధ్యక్షులు బెనికి రాజేందర్, భజన మండలి అధ్యక్షులు ఆకుల దామోదర్, ఉపాధ్యక్షులు దూలం శంకర్, పనికేలా శివకృష్ణ, సమితి సభ్యులు కురిమిళ్ల తిరుపతి, గందే ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాల మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ పరామర్శ



**నర్సింహులపేట, మార్చి 9 (పీపుల్స్ డైరీ) :** మండల కేంద్రానికి చెందిన సంకపల్లి నరసింహారెడ్డి అనారోగ్యానికి గురై చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డి.ఎస్. రెడ్యానాయక్ సోమవారం ఆయనను పరామర్శించారు. ఈ సందర్భంగా నరసింహారెడ్డి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని ధైర్యం చెప్పారు. అదేవిధంగా ఇట్టి నరేందర్ రెడ్డిని కూడా కలిసి అనారోగ్యా నికి గల కారణాలను తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిం చారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షుడు మైదం దేవేందర్, గ్రామ పార్టీ అధ్యక్షుడు కొండబత్తిని జగదీశ్వర్, సీనియర్ నాయకుడు నెలకుర్తి సత్తిరెడ్డి, దేవస్థానం మాజీ చైర్మన్ బొల్లం రమేష్, మాజీ ఉపసర్పంచ్ కర్ల నాగన్న, నకిరేకంటి శివప్రసాద్, ఎండి మదర్ పాల్గొన్నారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి

### టిఎస్ఎస్ యుఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల వేణు



**మొగుళ్ళపల్లి, మార్చి 9(పీపుల్స్ డైరీ) :** రాష్ట్రంలోని విద్యాశాఖ పరిధిలో గత 19 సంవత్సరాలుగా వివిధ హోదాల్లో విధులు నిర్వర్తిస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులను వెంటనే క్రమబద్ధీకరించాలని సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల వేణు అన్నారు. సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి మూడు దశల పోరాటంలో భాగంగా యుటిఎఫ్ (ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం విరామ సమయంలో మండల కేంద్రంలోని ఎమ్మార్సీ (మండల విద్యా వనరుల కేంద్రం) కార్యాలయం ఆవరణలో సమగ్ర శిక్ష ఉద్యోగులు, యుటిఎఫ్ నాయకులు నల్ల రిబ్బన్ ధరించి నిరసన వ్యక్తం చేసి ప్రభుత్వం స్పందించి, సమస్యలను పరిష్కరించాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా టిఎస్ఎస్ యుఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వేణు మాట్లాడుతూ. ఉద్యోగులకు చెల్లించవలసిన 29 రోజుల సమ్మె కాలపు వేతనం వెంటనే చెల్లించాలని, క్రమబద్ధీకరించే లోపు పే స్కేలుతో ఆయా పోస్టుల ప్రకారం వేతనం చెల్లించాలని, నగదు రహిత ఆరోగ్య కార్డులు అందించాలని, తదితర సమస్యలు వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ స్పందించకుంటే యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 16వ తేదీన జిల్లా డివిజన్ స్థాయి నిరసన ప్రదర్శనలు, 20న చలో అసెంబ్లీ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగులు బట్టల సదయ్య, ఆరెల్లి చంద్రమౌళి, రమేష్, రాజు పాల్గొన్నారు.

## ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి



**చిట్యాల, మార్చి 9 (పీపుల్స్ డైరీ) :** టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ కేజీ బీవీ యుఆర్ఎస్ సమగ్ర శిక్ష ఉద్యోగుల ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి మూడు దశల పోరాటంలో భాగంగా సోమవారం పాఠశాల స్థాయిలో మధ్యాహ్న భోజన సమయంలో చిట్యాల కేజీబీవీ పాఠశాలలో నల్ల బ్యాడ్జీలతో నిరసన ప్రదర్శన చేశారు. ఇందులో భాగంగా టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షుడు పెద్దపల్లి యోగానందచారి మాట్లాడుతూ ఉద్యోగులకు చెల్లించవలసిన 29రోజుల సమ్మె కాలపు వేతనం వెంటనే చెల్లించాలని మినిమం టైమ్ స్కేలుతో ఆ పోస్ట్‌కి సంబంధించిన వేతనం చెల్లించాలని ఇతర సమస్యలు వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే 16వ తేదీన నిర్వహించు జిల్లా మరియు డివిజన్ స్థాయి నిరసన ప్రదర్శనలు 20 తేదిన నిర్వహించు చలో అసెంబ్లీ కార్యక్రమానికి ఉద్యోగులంతా పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరారు. ఇందులో కేజీబీవీ ఎస్ఓ సుమలత ఉపాధ్యాయ బృందం సమగ్ర శిక్ష ఉద్యోగులు మరియు టీఎస్ యుటిఎఫ్ సంఘ నాయకులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన నాయకులు



**చిట్యాల, మార్చి 9 (పీపుల్స్ డైరీ) :** మండలంలోని ఎలేటి రామయ్యపల్లి గ్రామానికి చెందిన సింగన వేణి మహేష్ వెడ్స్ కార్తీక మరియు రామచంద్రపురం గ్రామానికి చెందిన కొప్పుల సాయి వెడ్స్ ప్రత్యూష వివాహమునకు బిజెపి మండలాధ్యక్షుడు చిట్యాల గ్రామ ఉపసర్పంచ్ బుర్ర వెంకటేష్ గౌడ్ బిజెపి మండల ప్రధాన కార్యదర్శి మైధం శ్రీకాంత్ సోమవారం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో గుండ మణికుమార్ కేంసారపు ప్రభాకర్ బుర్రి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



## నిందితులను అరెస్టు చేయకపోవడం సరైనది కాదు

### అంబాల చంద్రమౌళి మాదిగ


**చిట్యాల, మార్చి 9 (పీపుల్స్ డైరీ) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం గంగారం ఎక్స్ రోడ్ రేగుల గూడెం గ్రామానికి చెందిన కలువల బాలాజీ కుటుంబంపై జరిగిన దాడి అనంతరం దాడి చేసిన వారిపై ఎస్సీ ఎస్టీ కేసు రిజిస్టర్ కావడం జరిగింది కానీ సంవత్సరంన్నర కాలం నుండి నేటి వరకు నిందితులను అరెస్టు చేయలేకపోయారు. దానికిగాను సోమవారం జిల్లా కేంద్రంలో అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్ నాయక్ ను ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి రాష్ట్ర నాయకులు మరియు ఎస్సీ ఎస్టి అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు అంబాల చంద్రమౌళి మాదిగ ఆధ్వర్యంలో బాధితులతో కలిసి అడిషనల్ ఎస్పీ కి దాని పట్ల పూర్తి వివరణ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా అంబాల చంద్రమౌళి మాదిగ మాట్లాడుతూ సంవత్సరంన్నర నుండి నిందితులను అరెస్టు చేయకపోవడం సరైనది కాదు అన్నారు. బాధిత కు టుంబానికి న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా సీనియర్ నాయకులు నోముల శ్రీనివాస్ మాదిగ ఎంఎస్పి భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ గాజుల బిక్షపతి మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు దోర్నాల రాజేందర్ మాదిగ ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ అంతడుపుల సురేష్ మాదిగ సీనియర్ నాయ కులు వేమునూరు జక్కన్న మాదిగ నమూళ్ళ సంపత్ మాదిగ మంద తిరుపతి మాదిగ చిరుపంగ చంటి మాదిగ మంతెన చిరంజీవి మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## ఆధునిక వ్యవసాయ పద్ధతులపై అవగాహన



**నర్సింహులపేట, మార్చి 9 (పీపుల్స్ డైరీ) :** మండలంలోని జయపురం రైతు వేదికలో సోమవారం రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులు, నూతన సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పంటల దిగుబడులు పెంచుకోవడానికి రైతులు ఆధునిక పద్ధతులను అనుసరించాలని మండల వ్యవసాయాధికారి జి. వినయ్ కుమార్ సూచించారు. పంటల నిర్వహణ విధానాలు, ఎరువులు--పురుగుమందుల సరైన వినియోగం, యూరియా యాప్, నానో యూరియా, నానో డిఏపీ ప్రయోజనాలపై రైతులకు వివరించారు. వరి పంటలో అధిక దిగుబడినిచ్చే రకాల గురించి తెలియజేశారు. అలాగే హెచ్‌టి పత్తి వినియోగంపై జాగ్రత్తలు సూచించారు. మరిపెడ వ్యవసాయ సాంకేతిక అధికారి శ్రీదేవి ప్రకృతి వ్యవసాయంలో జీవామృతం, ఘన జీవామృతం తయారీ విధానాలను వివరించారు. పశువైద్య అధికారి సౌమ్య పశువుల సంరక్షణ, అధిక పాల ఉత్పత్తి కోసం తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. కార్యక్రమంలో ఏఈఓలు మౌనిక, కల్యాణి, శరత్ చంద్ర, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే



**నర్సింహులపేట, మార్చి 9 (పీపుల్స్ డైరీ) :** మండలంలోని బొజ్జన్నపేట గ్రామ పరిధిలోని భీమ్లా తండాకు చెందిన బానోతు హాతిరాం--మంజుల దంపతుల కుమారుడు ప్రవీణ్ వివాహ రిసెప్షన్ కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యా నాయక్ హాజరై నూతన వధూవరులు ప్రవీణ్--మైబులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా నూతన దంపతులు ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మైదం దేవేందర్, రామన్న, వీరన్న, బిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ బియ్యం పట్టివేత



**చిట్యాల, మార్చి9(పీపుల్స్ డైరీ) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రం శివారు పెట్రోల్ పంపు సమీపంలో సివిల్ సప్లై ఇన్స్పెక్టర్ రాజు తన సిబ్బందితో సోమవారం టేకుమట్ల వైపు నుండి వస్తున్న ట్రాలీ ఆటో తనిఖీ చేయగా అందులో పిడిఎస్ రేషన్ బియ్యం బస్తాలు ఉండగా వాటిని స్వాధీనం చేసుకొని ట్రాలీ ఆటోను పోలీస్ స్టేషన్‌కు తరలించారు. చిట్యాల ఎస్ఐ శ్రావణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం చిట్యాల పెట్రోల్ పంపు సమీపంలో సివిల్ సప్లై ఇన్స్పెక్టర్ రాజు తన సిబ్బందితో ఉండగా టేకుమట్ల వైపు నుండి వస్తున్న అశోక లీ ల్యాండ్ ట్రాలీని తనిఖీ చేయగా అందులో 15 క్వింటాల రేషన్ బియ్యం 35 సంచులు ఉండగా ఆ బియ్యం కక్కర్ల సంపత్ తన డ్రైవర్ చుక్క రాజు సహాయంతో పరకాల చుట్టుప్రక్కల గ్రా మా లలో తక్కువ రేటుకు కొని అట్టి బియ్యాన్ని మహారాష్ట్ర లో అధిక రేటుకు అమ్మడానికి తీసుకెళ్తానని తన నేరాన్ని అంగీకరించారని తెలిపారు. సివిల్ సప్లై ఇన్స్పెక్టర్ ఫిర్యా దు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ శ్రావణ్ కు మార్ తెలిపారు. కార్యక్రమంలో ఏఎస్ఐ సమిరెడ్డి ఉన్నారు.

## ఇంటికన్నెలో ఎన్ఎస్ఎస్ క్యాంప్ ప్రారంభం




**కేసముద్రం, మార్చి 9 (పీపుల్స్ డైరీ) :** ఇంటికన్నె గ్రామంలో ఎన్ఎస్ఎస్ క్యాంప్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా.రమేష్ నాయక్ గుగులోతు ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగింది.ముఖ్యఅతిథిగా ఇంటికన్నె సర్పంచ్ భూక్యా మంగ్య నాయక్ ఉపసర్పంచ్ రమేష్ పంచాయతీ కార్యదర్శి సరిత వార్డ్ మెంబర్ నలమాస సందీప్ యాకయ్య మల్లయ్య కేసముద్రం డిగ్రీ కళాశాల లెక్చరర్లు ,నాన్ టీచింగ్ మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ రాజు మాట్లాడుతూ విద్యార్థులు సమాజానికి సేవ చేయాలని మరియు గ్రామ అభివృద్ధికి సహకరించాలని సూచించారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు గ్రామంలో శుభ్రత కార్యక్రమం, చెట్లు నాటడం, అవగాహన ర్యాలీలు నిర్వహించారు.

## ఎస్ఎస్ఏ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని నల్లబ్యాడ్జీలతో నిరసన

**గణపురం, మార్చి 09 (పీపుల్స్ డైరీ) :** విద్యాశాఖలో ఏళ్ల తరబడి సేవలందిస్తున్న సమగ్ర శిక్షా అభియాన్ (ఎస్ఎస్ఏ) ఉద్యోగుల న్యాయమైన సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని టీఎస్ యూటీఎఫ్ మండల అధ్యక్షుడు గోస్కుల వీరన్న డిమాండ్ చేశారు.



రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మూడు దశల పోరాటంలో భాగంగా సోమవారం మండల కేంద్రంలో ఎస్ఎస్ఏ, కేజీబీవీ ఉద్యోగులు భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వీరన్న మాట్లాడుతూ... కాంట్రాక్ట్ ఉద్యోగులను వెంటనే రెగ్యులరైజ్ చేయాలని, అప్పటి వరకు మినిమం టైమ్ స్కేల్ అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ముఖ్యంగా మహిళా ఉద్యోగులకు ప్రసూతి సెలవులు, మెడికల్ లీవ్స్ కల్పించకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెంటనే అమలు చేయాలని, గతంలో నిర్వహించిన 29 రోజుల సమ్మె కాలానికి సంబంధించిన పెండింగ్ వేతనాలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ జనరల్ సెక్రటరీ పరికి రమేష్, కేజీబీవీ ఎస్ ఓ జి లావణ్య, ఉపాధ్యాయ బృందం, సమగ్ర శిక్ష ఉద్యోగులు, టీఎస్ యుటిఎఫ్ సంఘ నాయకులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## సర్వైకల్ క్యాన్సర్ నివారణకై హెచ్‌పివి వ్యాక్సిన్



**చిట్యాల, మార్చి 9 (పీపుల్స్ డైరీ) :** సర్వైకల్ క్యాన్సర్ నివారణ కోసం హెచ్‌పివి వ్యాక్సిన్ పనిచేస్తుందని చిట్యాల సిహెచ్‌సి సూపరింటెండెంట్ డాక్టర్ అల్లాడి శ్రీకాంత్ అన్నారు. సోమవారం ఆయన మండల కేంద్రంలోని సిహెచ్‌సిలో హెచ్‌పివి వ్యాక్సిన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఉచితంగా అందజేస్తున్న హెచ్పివి వ్యాక్సిన్ ను 14 నుండి 15 సంవత్సరాల మధ్య వయసు కలిగిన బాలికలందరికీ తప్పనిసరిగా ఇప్పించాలని తల్లిదండ్రులకు సూచించారు. హెచ్ పి వి వ్యాక్సిన్ తీసుకోవడం వల్ల 95% వరకు గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్ను నిరోధించవచ్చని అన్నారు. ఈ వ్యాక్సిన్ పట్ల ఎటువంటి అపోహలు అవసరం లేదన్నారు. ఇప్పటివరకు ఇది కేవలం ప్రైవేట్ ఆస్పత్రుల్లోనే అందుబాటులో ఉండేదని సర్వైకల్ క్యాన్సర్‌ను నిర్మూలించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఉచితంగా ఈ వ్యాక్సిన్ ను అందిస్తుంది అని తెలిపారు. సోమవారం 8 మంది బాలికలకు వ్యాక్సిన్ ఇప్పించారు. ఈ కార్యక్ర మంలో మెడికల్ ఆఫీసర్స్ డ్యూటీ డాక్టర్స్ డెంటిస్ట్ డాక్టర్ జగన్నాథ్ డాక్టర్ నాగరాణి డాక్టర్ అఖిల డాక్టర్ కావ్య డాక్టర్ ఉదయ్ కుమార్ హాస్పిటల్ స్టాఫ్ ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## చెన్నూరులో జనసేన సభ్యత్వ నమోదు



చెన్నూర్ మార్చి09 (పీపుల్స్ డైరీ) : మంచిర్యాల జిల్లా చెన్నూర్ పట్టణంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం ఉత్సాహంగా నిర్వహించారు. పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద జరిగిన ఈ కార్యక్రమాన్ని జనసేన పార్టీ రాష్ట్ర యువజన విభాగం నాయకులు సిద్ధూ ఆధ్వర్యంలో నిర్వహించారు. పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నాయకులు మంతెన సంపత్ కుమార్, చెన్నూర్ నియోజకవర్గ నాయకులు జీవన్ వడ్లకొండ హాజరయ్యారు. అనంతరం మాట్లాడుతూ చెన్నూర్ నియోజకవర్గంలో ప్రతి ఒక్కరూ జనసేన పార్టీ సభ్యత్వం తీసుకోవాలని పిలుపునిచ్చారు. పార్టీ సభ్యత్వం తీసుకున్న వారికి అనుకోని ప్రమాదం జరిగిన సందర్భంలో వారి కుటుంబానికి రూ.5 లక్షల బీమా సహాయం అందించేందుకు జనసేన పార్టీ అండగా నిలుస్తుందని పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ప్రకటించారని తెలిపారు. ఈ భరోసాతో ప్రజలు పెద్ద సంఖ్యలో సభ్యత్వం తీసుకోవడానికి ముందుకు వస్తున్నారని నాయకులు పేర్కొన్నారు. అలాగే ప్రజలు స్పందిస్తూ పవన్ కళ్యాణ్‌పై తమకు విశేషమైన నమ్మకం ఉందని, ఆయన ఆశయాలు ప్రజల సంక్షేమానికి దోహదపడేవిగా ఉన్నాయని పేర్కొన్నారు. అందుకే జనసేన పార్టీలో చేరేందుకు ముందుకు వస్తున్నామని హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణలో జనసేన పార్టీ లేదు అని చెప్పేవారికి సమాధానంగా ప్రతి గ్రామంలో ఒక్కొక్కరు జన సైనికులుగా ముందుకు వస్తున్నారని నాయకులు తెలిపారు. భవిష్యత్తులో బలమైన ప్రణాళికతో పార్టీ గెలుపు దిశగా అడుగులు వేస్తుందని వారు విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు బాలు, నవీన్ గంధం పొన్నం సాయి, జీవన్, దుర్గం లక్ష్మణా చారి హరీష్, శ్రీనివాస్, అభిషేక్, రవీందర్, మధుకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిపుష్టికి చర్యలు : కలెక్టర్



ఖమ్మం, మార్చి 09 (పీపుల్స్ డైరీ) : పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిపుష్టికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని, ఆసుపత్రిలో పారిశుద్ధ్యం పనులు పక్కగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సోమవారం ఖమ్మం నగరం శ్రీనివాస నగర్‌లోని పట్టణ ప్రాథమిక ఆర్యోగ కేంద్రంను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్పిటల్ పరిసరాలలో పేరుకుపోయిన చెత్తను తొలగించే పనులను కలెక్టర్ పరిశీలించారు. ప్రాంగణంలో పిచ్చి మొక్కలు, చెత్త పేరుకుపోకుండా ప్రతి రోజూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని, రోగులకు వైద్యం కు ఉపయోగించిన వ్యర్థాలు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఆసుపత్రిలో తిరుగుతూ ఓపి సేవలు, ఐపీ సేవలు, డ్రగ్ స్టోర్ రూంలో మందుల నిల్వలను పరిశీలించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా నిరంతరం అందుబాటులో ఉండేలాగా వైద్యులు, సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలని ఆదేశించారు. ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవల గురించి నేరుగా పేషెంట్లను అడిగి తెలుసుకున్నారు. ఏ ప్రాంతం నుండి వచ్చినది, వచ్చి ఎంత సమయం అయింది, సమస్య ఏమిటి అని అడిగి తెలుసుకున్నారు. రోజుకు ఎన్ని ఓ.పి. లను చూస్తున్నది, గర్భిణిలకు ప్రత్యేక సేవలు, సాధారణ కాన్పులకు ఏలాంటి చర్యలు తీసుకుంటున్నారని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఐపి ఎంత మంది, ఏ ఏ వ్యాధులకు ఎక్కువగా వస్తున్నది అడిగారు. ఎంసిహెచ్, ఎన్సీడి, ఇడిడి రిజిస్టర్ లను పరిశీలించారు. వైద్య పరిక్షల సాంపిల్స్ కలెక్షన్స్ గురించి, ఎంత మందికి పరీక్షలు చేసింది అడిగి తెలుసు కున్నారు. పట్టణ ఆరోగ్య కేంద్ర పరిధిలో నమోదైన గర్భిణులను సకాలంలో వైద్య పరీక్షలు చేయించుకొనేలా చర్యలు తీసుకోవాలని వైద్య అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ... ఆరోగ్య కేంద్రం ఆవరణంలో పేషంట్ల గదులు శుభ్రంగా ఉండేలా చూడాలని, పరిసరాల పరిశుభ్రత పాటించాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ దవాఖానకు వచ్చే ప్రజలకు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పించాలన్నారు. అత్యవసర మందులు సరిపోను స్టాక్ ఉండాలని, అవసరమైన మందులకు వెంట వెంటనే ఇండెంట్ పెట్టాలని అన్నారు. మందుల లభ్యత, ఎక్కువగా అవసరమయ్యే మందులు నిల్వ ఉండేలా చూడాలన్నారు. రోగులు మందులు బయట కొనుక్కునే పరిస్థితి రావద్దన్నారు. ఏఎన్ఎం, ఆశాలు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో కొరత లేకుండా చూడాలన్నారు. కావాల్సిన ఏఎన్ఎం, ఆశాల గురించి, వైద్య సేవలు అందుబాటులో లేని ప్రాంతాలను గుర్తించి, అక్కడ క్రొత్త ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. పట్టణ ఆరోగ్య కేంద్రాల్లో సిబ్బంది, మందులు, వనరుల కల్పన కు చర్యలు తీసుకోవాలని, పట్టణ ఆరోగ్య కేంద్రాలు సమర్థవంతంగా పనిచేస్తే, ప్రజలకు దగ్గర్లో వైద్య సేవలు అందడంతో పాటు, జిల్లా కేంద్ర ఆసుపత్రికి రోగుల తాకిడి తగ్గుతుందని అన్నారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా డి.ఎం.హెచ్.వో. డా. రామారావు, డిప్యూటీ డి.ఎం.హెచ్.వో. డా. వేణు మాధవ్, వైద్యాధికారులు డా. సమీరా, డా.సురేష్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## 10వ తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్

మంచిర్యాల ప్రతినిధి, మార్చి 9 (పీపుల్స్ డైరీ) : భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ (యుఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. సోమవారం నస్పూర్‌లో ని సింగరేణి హైస్కూల్లో జిల్లా కార్యదర్శి మిట్టపల్లి తిరుపతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువులో ముందుకు రావాలని, తమ ప్రతిభను నిరూపించుకోవడానికి ఇలాంటి టాలెంట్ టెస్టులు ఉపయోగపడతాయని తెలిపారు. విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతను వెలికితీయడానికి యుఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ టాలెంట్ టేస్టులో కేజీబీవీ పాఠశాలకు చెందిన టీ.హారిక ప్రథమ స్థానం, ఆక్స్ఫర్డ్ హైస్కూల్‌కు చెందిన నిహారిక, తీగల్ పహాడ్‌కు చెందిన దివ్య ద్వితీయ స్థానం. ఉజ్వల హై స్కూల్‌కు చెందిన శ్రీరామ్ తృతీయ స్థానం పొందారని తెలిపారు. కార్యక్రమంలో కేజీ బీవీ జిల్లా కోఆర్డినేటర్ విజయలక్ష్మి, ఎంఈఓ పద్మజ, నస్పూర్ ఏఎస్ఐ శకుంతల, ట్రస్మా జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు ఉపేందర్, సింగరేణి స్కూల్ ప్రిన్సిపాల్ బి. శ్రీనివాస్ లు పాల్గొన్నారు.







# రైస్ మిల్లర్ల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

### ములుగు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బాదం ప్రవీణ్

ములుగు, మార్చి 9 (పీపుల్స్ డైరీ) : తెలంగాణ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ పిలుపు మేరకు ములుగు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బాదం ప్రవీణ్ ఆధ్వర్యంలో ములుగు జిల్లాకు చెందిన రైస్ మిల్లర్లు సోమవారం నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తంచేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్దకు వెళ్లి తమ సమస్యలను వివరించి జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మిల్లర్లు మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులకు, ప్రభుత్వానికి మధ్య కీలకమైన వారధిగా పనిచేస్తున్న రైస్‌మిల్ ఇండస్ట్రీ గత కొన్ని సంవత్సరాలుగా తీవ్రమైన ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటోందని తెలిపారు. ప్రభుత్వ విధానాలు, పెరుగుతున్న ఉత్పత్తి ఖర్చులు, విద్యుత్ చార్జీలు, గోదాముల కొరత, ధాన్యం నాణ్యత సమస్యలు వంటి అనేక కారణాల వల్ల రైస్ మిల్లర్లు నష్టాల బాటలో నడుస్తున్నారని పేర్కొన్నారు. ప్రత్యేకంగా 2019-20 కరోనా కాలంలో ప్రభుత్వం ధాన్యం భారీగా కేటాయించడంతో చాలా రైస్ మిల్లులు సమయానికి బియ్యం అందించలేకపోయాయని తెలిపారు. హమాలీలు, గోదాముల కొరత వంటి కారణాల వల్ల ధాన్యం నిల్వలు ఎక్కువకాలం ఉండి నాణ్యత దెబ్బతిన్నదని, దీనివల్ల మిల్లర్లు భారీ నష్టాలను చవిచూశారని చెప్పారు. అదేవిధంగా అప్పట్లో ధాన్యం మద్దతు ధర 1835 రూపాయలు ఉండగా ప్రస్తుతం 2025-26 నాటికి అది 2389 రూపాయలకు పెరిగిందని తెలిపారు. ఈ పరిస్థితుల్లో డిఫాల్ట్ మిల్లర్లు ప్రభుత్వానికి బియ్యం అందించాలంటే అదనంగా లక్షల రూపాయలు ఖర్చు చేయాల్సి వస్తోందని, దీనితో పాటు ప్రభుత్వం విధించిన 25 శాతం పెనాల్టీ మరియు 12 శాతం వడ్డీ మిల్లర్లపై తీవ్రమైన ఆర్థిక భారంగా మారిందని అన్నారు. ఇటీవల కరీంనగర్ జిల్లాలో ఒక డిఫాల్ట్ రైస్ మిల్ కుటుంబానికి చెందిన మహిళ ఆత్మహత్య చేసుకున్న సంఘటనను ప్రస్తావిస్తూ, ఇటువంటి ఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని మిల్లర్లు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు మూడో వంతు రైస్ మిల్లులు డిఫాల్టర్లుగా మారిన పరిస్థితి నెలకొన్నదని ఆందోళన వ్యక్తం చేశారు. అంతేకాకుండా మిల్లర్లకు ప్రభుత్వం నుంచి రావలసిన మిల్లింగ్ చార్జీలు, ట్రాన్స్పోర్ట్ చార్జీలు, డ్రైయేజ్ చార్జీలు, కస్టోడియన్ చార్జీలు కూడా గత కొన్ని సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ బకాయిలను వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో డిఫాల్ట్ మిల్లర్లపై విధించిన 25 శాతం పెనాల్టీ, 12 శాతం వడ్డీని మాఫీ చేసి, ప్రభుత్వానికి ఇవ్వాల్సిన బియ్యాన్ని నాలుగు వాయిదాలలో చెల్లించే విధంగా అవకాశం కల్పించాలని ములుగు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రభుత్వంను కోరింది. రైస్ మిల్ పరిశ్రమ రైతులకు మద్దతుగా నిలుస్తూ వేలాది మందికి ఉపాధి కల్పిస్తున్న కీలక రంగమని, ఈ రంగం క్షీణిస్తే రైతులు, కార్మికులు, రవాణా రంగం వంటి అనేక రంగాలు ప్రభావితమవుతాయని తెలిపారు. అందువల్ల ప్రభుత్వం మిల్లర్ల సమస్యలను పరిగణలోకి తీసుకొని తక్షణమే అనుకూల నిర్ణయం తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో ములుగు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బాదం ప్రవీణ్ గారు మరియు అసోసియేషన్ సభ్యులు, జిల్లా వ్యాప్తంగా ఉన్న పలువురు రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

### ఎమ్మెల్యే రాందాస్ నాయక్

ఏన్కూరు, మార్చి 9 :పీపుల్స్ డైరీ) : అభివృద్ధి సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ఆదేశించారు. సోమవారం స్థానిక రైతు వేదికలో 99 రోజుల ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక పై అన్ని శాఖల అధికారులతో మండల స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు సమానత్వం పనిచేయాలని సూచించారు. ఎన్నికల ముందు ప్రజలకు సర్పంచ్ లు ఇచ్చిన అన్ని హామీలకు నిధులను సమకూరుస్తానని హామీ ఇచ్చారు. రానున్న రోజుల్లో రాజకీయాలకతీతంగా అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఎంపీడీవో



తుమ్మలపల్లి కృష్ణ, తహసిల్దార్ సిహెచ్ శేషగిరిరావు, ఎంఈఓ నాగిరెడ్డి, ఏవో నరసింహారావు, ఎంపీ ఓ జీవీఎస్ నారాయణ, విద్యుత్ శాఖ డిఈ రమేష్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుగులోత్ లచ్చి రామ్ నాయక్, కాంగ్రెస్



పార్టీ మండల అధ్యక్షుడు స్వర్ణ నరేంద్ర కుమార్, నాయకులు మేడా ధర్మారావు, మాదినేని లెనిన్,వాసిరెడ్డి నాగేశ్వరరావు, షేక్ గాలిబ్ సాహెబ్, మొగిలి నాగరాజు, వివిధ గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, అధికారులు పాల్గొన్నారు

# దేశాభివృద్ధిలో మహిళల పాత్ర అమూల్యమైనది

### అంగన్వాడి సూపర్వైజర్ పద్మజ

గోవిందరావుపేట, మార్చి 9 (పీపుల్స్ డైరీ) : దేశ అభివృద్ధిలోమహిళల పాత్ర ఎంతో అమూల్యమైనదని అంగన్వాడి ఉపాధ్యాయురాలు పద్మ అన్నారు. ప్రపంచ మహిళా దినోత్సవ సందర్భంగా పసర నాగారం గ్రామపంచాయతీ ఆవరణలో సోమవారం ఏర్పాటు చేసిన ప్రపంచ మహిళా దినోత్సవ కార్యక్రమానికి స్థానిక సర్పంచ్భూక్య సుమలత అధ్యక్షతన జరిగింది, ప్రపంచ మహిళ దినోత్సవానికి పురస్కరించుకొని ప్రథమంగా గృహిణి లతో పాటు ప్రభుత్వ శాఖల్లో విధులు నిర్వహిస్తున్న మహిళలను శాలువాలతో సన్మానించడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన అంగన్వాడి ఉపాధ్యాయురాలు పద్మ మాట్లాడుతూ మొదట ప్రపంచ మహిళా దినోత్సవాన్ని మహిళా శ్రామిక దినోత్సవం గా పిలిచేవారని ఆమె తెలిపారు, కాలక్రమేనా ప్రపంచ మహిళా దినోత్సవం గా పిలుచుకోవడం జరుగుతుందని అన్నారు, వివిధ ప్రాంతాల్లో ఆచరణలో మహిళలకు గౌరవం గుర్తింపునిస్తు సాధారణ ఉత్సవం నుండి మహిళ ఆర్థిక రాజకీయ సామాజిక సాధనాల ఉత్పత్తిగా మారిందన్నారు, మహిళల హక్కుల సాధన కోసం, హక్కుల సమానత్వాన్ని గుర్తిస్తుంది అని ఆమె తెలిపారు, కుటుంబ సమాజం మరియు దేశ అభివృద్ధిలో మహిళా సాధికారతను పెంచడంలో మన అందరి బాధ్యతగా గుర్తించాలన్నారు ప్రతి మహిళ తమ కలలను నిజం చేసుకు



నేలా ప్రోత్సహించాలని మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలు మహిళా శక్తిగా స్మరించుకోవడం మన అందరి బాధ్యతని గుర్తు చేశారు, కార్యక్రమంలో గ్రామపంచా యతీ పాలకవర్గ సభ్యులు రాజశేఖర్, సదాలక్ష్మి, ఏ కుల లక్ష్మి, కూరాకుల జ్యోతి, భద్రమ్మ, యాకుబ్బి, వనిజ, సరిత, జిమ్మ వరలక్ష్మి, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



## టియుటిఎఫ్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం

కరీమాబాద్, మార్చ్ 9(పీపుల్స్ డైరీ) : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని హన్మకొండలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల సుబేదారి లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాణ్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ుఖుఖీ రాష్ట్ర అధ్యక్షులు రామినేని వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎన్నో పోరాటాల ఫలితంగా మహిళలు తమ హక్కులను సాధించుకున్నారని, అయినను మరెన్నో ఎన్నో హక్కులను సాధించు కోవాల్సింది ఉందన్నారు. అన్నిట్లో సగం, ఆకాశంలో సగం అన్నట్లు ఉన్నప్పటికీ కుటుంబంలో, సమాజంలో, లింగ వివక్ష పోలేదని లింగ వివక్ష లేని సమాజం కోసం మనమంతా పాటుపడాలన్నారు. ఈ.సమావేశంలో రాష్ట్ర జిల్లా నాయకులు యర్రంశెట్టి స్నేహ, పోలమారు జ్యోతి,గోపాల దాస్, శ్రీవిద్య ధారా, గణేష్, నూతన, కంటి బాబు,దామెర బిక్షపతి, పాలకొండ వీరస్వామి, పంబల రాజు, చిత్తలూరు వెంకటేశ్వరరావు, మంజుల, తక్కల్లపల్లి కవిత, చాగంటి దీపిక, బొజ్జ ప్రభ, బానోతు లలిత, పి.కవిత పాల్గొన్నారు.

## ఉత్తమ పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం

కరీమాబాద్, మార్చ్ 9 (పీపుల్స్ డైరీ) : వరంగల్ నగరంలోని 40వ డివిజన్‌లో మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని తమ ప్రాణంకన్నా ప్రజాసేవ ముఖ్యమని సమాజానికి అత్యుత్తమ సేవలందిస్తున్న కార్మికులను 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ మహానగర పాలక సంస్థ విధులను సక్రమంగా నెరవేర్చడానికి పారిశుద్ధ పనులు చేపడుతున్న కార్మికుల సేవలను మర్చిపోలేమని 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా డివిజన్లోని ఎస్కే గౌడ్ కళాభవనంలో ఉత్తమ కార్మికులను గుర్తించి వారిని కార్పొరేటర్ మరుపల్ల రవి శాలువా కప్పి, సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు వనం కుమార్, మరుపల్ల గౌతం, శెట్టి మోహన్,ఎండి వహీదా, గుళ్ళపల్లి కర్ణ, సమీనా, ఫర్హానా, కుండె రాజు, చీర రమేష్, గోనె మధు, బొట్ల మహేష్, జవాన్ల కృష్ణ, ఆదాం తదితరులు పాల్గొన్నారు.



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY **KONDAPARTHI KIRAN,** PRINTED AT SATYANARAYANA PRINTERS, H.NO.4-6-144, TILAK ROAD, KARIMNAGAR-505001, KARIMNAGAR DISTRICT, TELANGANA, STATE. PUBLISHED AT H.NO. 10-3-488, OPP: RTC WORK SHOP, KARIMNAGAR-505001, KARIMNAGAR DISTRICT, TELANGANA STATE,
**EDITOR : KONDAPARTHI KIRAN.RNI NO: TEL/TEL/2009/28544, CELL:9493019044,** e-mail : peoplesdairydaily@gmail.com